రిపోర్టర్లు కావలెను
తొలి సమయం
తెలుగులో రాయగల సమర్థత, సమాజం పట్ల అవగాహన ఉంటే చాలు.
తెలుగు రాష్ట్రాలలో సంచలనాలు సృష్టిస్తున్న 'తొలి సమయం' మీకు సరైన వేదిక.. అన్ని జిల్లాల, మండలాల మరియు నియోజకవర్గాల పరిధిలో పనిచేసేందుకు అవకాశం కల్పింస్తోంది. రిపోర్టర్లు కావాలి.
ఇంకెందుకు ఆలస్యం...
9000689544, 7569944360 నంబర్లకు వాట్సాప్‌లో మీ బయోడేటాను పంపండి.



దిన పత్రిక
# తొలి సమయం
వాస్తవమే గమ్యం! గమనం!!

సంపుటి : 02 సంచిక : 227 శుక్రవారం 29-08-2025 ఎడిటర్ వేముల అయోధ్య రాములు పేజీలు : 6 వెల : 5/-


## ముప్పు తొలగలేదు..
# అప్రమత్తంగా ఉండండి

- నష్టంపై పూర్తి నివేదిక సిద్ధం చేసిమరమ్మతులు చేపట్టండి
- హైలెవల్ బ్రిడ్జిల నిర్మాణానికి చర్యలు తీసుకోవాలి
- ప్రజలకు ఏ చిన్న కష్టం వచ్చినా..తక్షణంసేవలు అందించడానికి సిద్ధంగా ఉండండి
- మేడిగడ్డపై సాంకేతిక కమిటీసూచనల ప్రకారం చర్యలు
- కాళేశ్వరంబ్యారేజీల్లో నీటి నిలువ క్షేమం కాదనిఎన్‌డిఎస్ఏ చెప్పింది
- ఏరియల్ సర్వేఅనంతరం సిఎం రేవంత్

హైదరాబాద్ : వర్షాల వల్ల ఎంత నష్టం వచ్చింది అనే దానిపై పూర్తిగా నివేదిక సిద్ధం చేసి మరమ్మతుల చేపట్టాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. వర్ష ప్రభావిత ప్రాంతాల్లో ఏరియల్ సర్వే నిర్వహించిన అనంతరం మెదక్‌లో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజలకు చిన్న కష్టమొచ్చి నా అధికారులు అప్రమత్తంగా ఉండి వారికి తక్షణ సేవలు అందించేలా చూడాలని సిఎం సూచించారు. మెదక్ జిల్లా లో జరిగిన నష్టంపై పూర్తి స్థాయిలో నివేదిక అందించాలని అధికారులను ఆయన ఆదేశించారు. వరదముప్పు ఇంకా పోలేదని అప్రమత్తంగా ఉండాలని ఆయన సూచించారు. రోడ్లు తెగిన చోట యుద్ధప్రాతిపదికన మరమ్మతులు చేపట్టి రవాణా సౌకర్యాన్ని వెంటనే పునరుద్ధరించాలని సిఎం రేవంత్ ఆదేశించారు. జిల్లా యంత్రాంగం అప్రమత్తంగా ఉండి, ఎటువంటి ఆస్తి, ప్రాణనష్టం జరగకుండా చూడాల్సి న బాధ్యత మనందరిపై ఉందని సిఎం రేవంత్‌రెడ్డి సూచించారు.



వాగులు, వంకలు, చెరువులు ఉధృతంగా ప్రవహిస్తున్నందన ప్రజలు జాగ్రత్తగా ఉండాలని సిఎం సూచించారు. డిజాస్టర్ మేనేజ్‌మెంట్‌లో భాగంగా వరద నష్టాలను అంచనా వేస్తూ శాశ్వత ప్రాతిపదికన హై లెవల్ బ్రిడ్జిలు క ట్టడానికి చర్యలు తీసుకోవాలని సిఎం రేవంత్ ఆదేశించారు. పంటనష్టాన్ని అంచనా వేసినప్పుడు ఫొటోక్యాప్చర్ వీ డియో క్యాప్చర్ ద్వారా జిల్లాలో జరిగిన సమగ్ర వివరాల ను భద్రపరచాలని సిఎం సూచించారు. వర్షపాతం నమో దు వివరాలను ఎప్పటికప్పుడు అంచాన వేస్తూ ప్రజలకు ప లు జాగ్రత్తలు తీసుకునేలా అవగాహన కల్పించాలని ఆయ న సూచించారు. అంతకుముందు ఆయన మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, పిసిసి చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్‌తో పాటు హెలికాప్టర్‌లో బేగంపేట విమానాశ్రయం నుంచి ఏరియల్ సర్వే కోసం బయలుదేరి వెళ్లారు. హెలిక్యాప్టర్ నుంచి శ్రీపా ద ఎల్లంపల్లి, గోదావరి నదిని సిఎం రేవంత్‌రెడ్డి పరిశీలించారు. అనంతరం ఎల్లంపల్లి ప్రాజెక్టు వద్ద ల్యాండ్

మిగతా 2లో



## టారిఫ్ వార్ తాత్కాలికమే

- అమెరికాతో సుంకాల సమస్య పరిష్కారానికి కొనసాగుతున్న కృషి
- ప్రభుత్వవర్గాల స్పష్టీకరణ భారతీయ ఉత్పత్తులపై 50శాతం సుంకాల
- బాదుడు షురూ మూడింట రెండు వంతుల ఉత్పత్తులపై అదనపు భారం
- ఇండియాతో అమెరికాకు భారీ వాణిజ్య లోటు ఉందన్న అమెరికా ఆర్థిక
- మంత్రి బెస్సెంట్ రష్యా చమురు దిగుమతి ఆపితేనే సుంకాలు తగ్గిస్తాం
- ట్రంప్ ఆర్థిక సలహాదారు కెవిన్ హాసెట్ స్పష్టీకరణ ఉక్రెయిన్ సంఘర్షణ

న్యూఢిల్లీ : భారతీయ ఉత్పత్తులపై అమెరికా అదనంగా విధించిన 25 శాతం సుంకం ఆగస్టు 27 నుంచి అమలులోకి వస్తున్నది. ఈ మేరకు అమెరి కా ఓ ముసాయిదా నోటీసు జారీ చేసింది. దీని ప్రభావం భారతదేశం అమెరికాకు చేసే 48 బిలియన్ అమెరికా డాలర్ల ఎగుమతులపై పడుతుం ది. అమెరికా మార్కెట్ లో ప్రవేశించే భారతీయ వస్తువులపై సుంకం మొత్తం మీద ఇప్పుడు 50 శాతంగా ఉంటుంది. రష్యా నుంచి చమురు, సై నిక పరికరాలు కొనుగోలు చేసినందుకు జరిమానాగా అమెరికా ఆగస్టు 7న భారతీయ ఉత్పత్తుల పై 25 శాతం సుంకాన్ని విధించింది. ఆగస్టు 27 నుంచి మరో 25 శాతం సుంకాలను విధిస్తున్న ట్లు ప్రకటించింది. పెంచిన సుంకాలు 2025 ఆగస్టు 27 మధ్యాహ్నం 12.01 గంటల నుంచి అమలులోకి

మిగతా 2లో

## ఉత్తర తెలంగాణను ముంచెత్తిన భారీ వర్షాలు



బంగాళాఖాతంలో ఏర్పడిన తీవ్ర అల్పపీడనం ప్రభావంతో భారీ వర్షాలు, వరదలు ఉత్తర తెలంగాణను ముంచెత్తు తున్నాయి. రాష్ట్రంలోని పలు జిల్లాల్లో శుక్రవారం అతి నుంచి అత్యంత భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ పేర్కొంది. ఉత్తర తెలంగాణలోని కొన్ని జిల్లాల్లో అత్యంత భారీ వర్షం కురిసే అవకాశం ఉన్నట్లు పేర్కొంది. వీటిలో నిర్మల్, జగిత్యాల, నిజామాబాద్, కామారెడ్డి జిల్లాలు ఉన్నాయి,. ఆ జిల్లాలకు రెడ్ అలర్ట్ జారీ చేసినట్లు వెల్లడించింది. ఉమ్మడి ఆదిలాబాద్, వరంగల్, ఉమ్మడి కరీంనగర్, మెదక్, వికారా బాద్ జిల్లాలకు అతి భారీ వర్ష సూచన ఉన్నట్లు తెలిపింది. ఈ ఐదు జిల్లాలకు ఆరెంజ్ హెచ్చరికలు జారీ చేసినట్లు వెల్లడించింది. హైదరాబాద్, రంగారెడ్డి, భద్రాద్రి కొత్తగూడెం, యాదాద్రి భువనగిరి, మహబూబ్ నగర్ జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని

మిగతా 2లో

## వరద ప్రభావిత ప్రాంతాలను పరిశీలించిన మంత్రి సీతక్క



కామారెడ్డి జిల్లాలో వరద ప్రభావిత ప్రాంతాలను రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి డా. ధనసరి అనసూయ (సీతక్క) పరిశీలించారు. ఈ పర్యటనలో ప్రభుత్వ సలహాదారు మహ్మద్ అలీ షబ్బీర్, జహీరాబాద్ ఎంపీ సురేష్ షెట్కార్ జిల్లా కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్ పాల్గొన్నారు. వరుసగా కురుస్తున్న అధిక వర్షాల కారణంగా ముంపుకు గురైన కామారెడ్డి పట్టణంలోని జి.ఆర్ కాలనీని మంత్రి స్వయంగా పరిశీలించారు. స్థానిక ప్రజలతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ వరద ప్రభావిత ప్రాంతాల్లో రవాణా అంతరాయాలు, విద్యుత్ సమస్యలు, త్రాగునీటి సరఫరాను పునరుద్ధరించా లన్నారు. లోతట్టు

మిగతా 2లో



2లో

## సిఎస్ పదవీకాలం 7 నెలలు పొడిగింపు

## లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి: మంత్రి అడ్లూరి



2



2

## ఉపరాష్ట్రపతి ఎన్నికలకు బిఆర్ఎస్ దూరం?

## స్టూడెంట్ వీసా ఇక నాలుగు సంవత్సరాలే



2

# ముప్పు తొలగలేదు.. అప్రమత్తంగా ఉండండి

అయ్యా రు. అక్కడ ఎల్లంపల్లి ప్రాజెక్టుకు వరద ప్రవాహం, అక్కడి పరిస్థితి గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ మేడిగడ్డ బ్యారేజీ విషయంలో సాంకేతిక కమిటీ సూచన ప్రకారం ముందుకు వెళ్తామని స్పష్టం చేశారు.

కాళేశ్వరం కమిషన్ నివేదికపై అసెంబ్లీ చర్చించి ముదుకెళ్తామని తెలియజేశారు. మేడిగడ్డ, సుందిళ్ల, అన్నారం బ్యారేజీలను ఒకే రకంగా కట్టారని ఈ మూడు బ్యారేజీల్లో నీటి నిల్వ, ఎత్తిపోతలు క్షేమం కాదని ఎన్డీఎస్ఏ చెప్పిందన్నారు. నీరు నిల్వ చేశాక మొ త్తం కూలిపోతే గ్రామాలు కొట్టుకుపోతాయని రేవంత్ ఆం దోళన వ్యక్తం చేశారు. మేడిగడ్డ పనికిరాకుండా పోయిందని ముఖ్యమంత్రి విమర్శించారు. శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజె క్టు మనకు ప్రాణవాయువు అన్నారు. గోదావరి జలాల విషయంలో మనకు ఎల్లంపల్లి చాలా కీలకమని ఆయన చెప్పారు. నిపుణులు కట్టిన ప్రాజెక్టు కాబట్టే దశాబ్దాలుగా ఎల్లంపల్లి నిలబడిందని, చాలా వ్యూహాత్మక ప్రాంతంలో ఎల్లంపల్లి ప్రాజెక్టు నిర్మించారని ఆయన చెప్పారు. కూలిపోయిన ప్రాజెక్టు, నిలబడిన ప్రాజెక్టుల మధ్య తేడా ఉందన్నా రు.మేడిగడ్డ పనికిరాకుండా పోయిందని, మేడిగడ్డ రిపేరు చేయకుండా అన్నారం, సుందిళ్లలో నీరు నిల్వ చేయవచ్చు కదా అని విలేకరులు అడిగిన ప్రశ్నకు సిఎం రేవంత్‌రెడ్డి సమాధానం ఇస్తూ అతి తెలివితేటలతో మామ, అల్లుడు ఒకరు స్వాతిముత్యం, మరొకరు ఆణిముత్యం అనుకుంటున్నారని ఆయన ఆరోపించారు. మేడిగడ్డ, అన్నారం, సుం దిళ్ల మూడు బ్యారేజీలు ఒకే రకమైన సాంకేతిక నైపుణ్యం తో నిర్మించారన్నారు.మేడిగడ్డ నుంచి నీటిని ఎత్తి అన్నారంలో పోయాలని, అక్కడి నుంచి సుందిళ్ల, శ్రీపాద ఎల్లంపల్లిలో పోయాలని సిఎం రేవంత్ సూచించారు. 3 బ్యారేజీల డిజైన్‌లో, నిర్మాణంలో, నిర్వహణలో లోపం ఉందన్నా రు. తాము 80 వేల పుస్తకాలు చదవలేదని, 80 వేల పుస్తకాలు చదివిన మేధావి సలహా అడుతున్నామని ఆయన అన్నారు. ఈ సందర్భంగా వరద నియంత్రణపై అధికారులకు సిఎం పలు సూచనలు చేశారు. అనంతరం వాతావరణం అనుకూలించకపోవడంతో కామారెడ్డిలో సిఎం రేవంత్‌రెడ్డి ప్రయాణించే హెలికాప్టర్ ల్యాండ్ కాలేకపోయింది. దీంతో సిఎం మెదక్ పోలీస్ పెరేడ్‌గ్రౌండ్‌కు హెలికాప్టర్ ల్యాండ్ ద్వారా చేరుకున్నారు. ముందుగా పోలీస్ పెరేడ్‌గ్రౌండ్‌లో సిఎం రేవంత్ గౌరవ వందనం స్వీకరించారు. కలెక్టర్ రాహుల్ ఎస్పీ డివి శ్రీనివాసరావులు సిఎంకు స్వాతగం పలికారు. అనంతరం వరదల పరిస్థితిపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సుమారు గంటపాట సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షలో నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, స్థానిక ఎంపి రఘునందన్ రావు, మెదక్ ఎమ్మెల్యే రోహిత్, మాజీ ఎమ్మెల్యే హనుమంతరావు ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ సమీక్షలో అధికారులకు సిఎం పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా మెదక్ జిల్లాలో జరిగిన నష్టం గురించి జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ సిఎంకు వివరించారు. వరదలకు జిల్లాలో ఇద్దరు మృతి చెందడంపై సిఎం విచారం వ్యక్తం చేశారు. వారికి ఆర్థిక సహాయం అందించాలని కలెక్టర్‌ను సిఎం రేవంత్ ఆదేశించారు.

జిల్లాలో యూరియా కొరత విషయంలో బఫర్ స్టాక్ డిస్‌ప్లే చేస్తూ ఉన్నామని రైతులు రాబోయే పంటల కోసం ఇప్పటి నుంచే యూరియాను కొనుగోళ్లు చేయడం వల్ల కొరత ఏర్పడిందని అధికారులు సిఎం రేవంత్‌తో పేర్కొన్నారు. యూరియాపై రైతులకు అవగాహన పెంపొందించాలని సిఎం రేవంత్ సూచించారు. మెదక్ పట్టణం పిల్లికొట్టాల్‌లో నీట మునిగిన సబ్ స్టేషన్ కు బదులు మరో కొత్త సబ్ స్టేషన్ మంజూరు చేయాలని సిఎం రేవంత్‌రెడ్డికి ఎంపి రఘునందన్‌రావు విజ్ఞప్తిచేశారు. మెదక్ నుంచి కామారెడ్డి వెళ్లే రహదారిని నాలుగులేన్‌లుగా మార్చాలని, బుధవారం నీట మునిగిన రామాయంపేట హాస్టల్ భవనాన్ని మరోచోట నిర్మించాలని సిఎంకు ఎంపి రఘునందన్ విన్నవించారు. దీనిపై సిఎం రేవంత్‌రెడ్డి సానుకూలంగా స్పందించారు. విపత్తు నిధులను కేంద్రం నుంచి తీసుకురావాలని ఎంపి రఘునందన్‌కు సిఎం రేవంత్ సూచించారు. అధికారులతో సమీక్ష అనంతరం ఫ్లడ్ ఎఫెక్టడ్ ఫొటో ఎగ్జిబిషన్‌ను



సిఎం రేవంత్‌రెడ్డి తిలకించారు. తిరిగి సాయంత్రం 6.20 నిమిషాలకు తిరిగి హైదరాబాద్‌కు పయణమయ్యారు.

రాష్ట్రంలో కురుసిన భారీ వర్షాలు, వరదలు, సహాయక చర్యలపై సిఎం రేవంత్ రెడ్డి బుధవారం అత్యవసర సమీక్ష నిర్వహించారు. జూబ్లీహిల్స్‌లోని సిఎం రేవంత్ రెడ్డి నివాసంలో జరిగిన ఈ సమీక్షలో డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క, మంత్రులు శ్రీధర్ బాబు, సీతక్క సంబంధిత అధికారులు పాల్గొన్నారు. వర్షాలు, వరదలు, ప్రస్తుతం అందుతున్న సహాయక చర్యల గురించి అధికారులను సిఎం అడిగి తెలుసుకున్నారు.

వరద ప్రభావిత జిల్లాల్లోని అధికారులను అప్రమత్తం చేయటంతో పాటు తక్షణం చేపట్టాల్సిన సహాయక చర్యలను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని సిఎం రేవంత్ ఆదేశాలు జారీ చేశారు. భారీ వర్షాల నేపథ్యంలో జిల్లాల యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని ఆయా జిల్లాల కలెక్టర్లను సిఎం ఆదేశించారు. ఎలాంటి విపత్కర పరిస్థితులొచ్చినా ఎదుర్కొనేందుకు అన్ని విభాగాలను, అధికారులను సర్వసన్నద్ధంగా ఉండాలని, వెంటవెంటనే అవసరమైన సహాయక చర్యలను చేపట్టాలని చెప్పారు. పరిస్థితులకు అనుగుణంగా ఎన్డీఆర్ఎఫ్, ఎస్‌డిఆర్ఎఫ్ బృందాల సాయం తీసుకోవాలని సిఎస్‌ను ముఖ్యమంత్రి ఆదేశించారు.కామారెడ్డి, మెదక్ జిల్లాల్లో మంగళవారం రా త్రి నుంచి కురుస్తున్న భారీ వర్షాలతో కామారెడ్డి, మెదక్ జి ల్లాలు అతలాకుతలం అయ్యాయి. ఈ రెండు జిల్లాల్లో కురుస్తున్న ఎడతెరిపిలేని వానల వల్ల వాగులు, వంకలు ఉప్పొం గి ప్రవహిస్తున్నాయి. అనేక ప్రాంతాలు వరదలో మునిగిపోగా కామారెడ్డిలో రైలు పట్టాలు సైతం వరదలో కొట్టుకుపోయాయి. ఈ క్రమంలో కామారెడ్డి, మెదక్ జిల్లాల పరిస్థితి గురించి కూడా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమీక్ష జరిపారు. రెండు జిల్లాల పరిస్థితిని ఎప్పటికప్పుడు అధికారులను ఆయన అడిగి తెలుసుకున్నారు.

ంగాణ రాష్ట్రంలో కురుస్తున్న భారీ వర్షాలు, వరదల నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఏరియల్ సర్వే నిర్వహించారు. వర్షాల కారణంగా జరిగిన నష్టాన్ని అంచనా వేయడానికి ముఖ్యమంత్రి స్వయంగా విహంగ వీక్షణం ద్వారా పరిస్థితిని సమీక్షించారు. ఏరియల్ సర్వే అనంతరం ఆయన ఎల్లంపల్లి ప్రాజెక్టును సందర్శించి, వరద ప్రవాహాన్ని పరిశీలించారు.

భద్రాచలం వద్ద గోదావరి నీటిమట్టం క్రమంగా పెరుగుతోంది. బుధవారం వరకు తగ్గుతూ వచ్చిన గోదావరి నీటిమట్టం ఈరోజు ఉదయం నుంచి వేగంగా పెరుగుతోంది. ఉదయం 10 గంటలకు గోదావరి నీటిమట్టం 37 అడుగులకు చేరింది. ఎగువ ప్రాంతాల నుంచి వస్తున్న వరద నీటి వల్ల ఇంకా నీటిమట్టం పెరుగుతుందని అధికారులు అంచనా వేస్తున్నారు. చర్ల మండలంలోని తాలిపేరు జలాశయంలోకి వరద నీరు భారీగా వచ్చి చేరుతోంది.రాష్ట్రంలో రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలు, వరదలపై రాష్ట్ర ప్రభుత్వం శరవేగంగా సహాయక చర్యలు చేపట్టింది. రాష్ట్రంలో ఇప్పటి వరకు వరదల్లో చిక్కుకున్న 1,071 మందిని రెస్క్యూ బృందాలు సురక్షితంగా కాపాడినట్టు ప్రభుత్వం పేర్కొంది. అలాగే, వరద ప్రభావిత ప్రాంతాల్లో 1,000 మందికి ఆహార పదార్థాలు అందజేసినట్టు తెలిపింది. ఈ సహాయక చర్యల్లో స్టేట్ డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ (ఎస్‌డిఆర్ఎఫ్), నేషనల్ డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ (ఎన్‌డిఆర్ఎఫ్), స్థానిక పోలీసు బృందాలు పాల్గొన్నట్టు ప్రభుత్వం తెలిపింది. అలాగే కొన్నిచోట్ల వరదలో చిక్కుకున్న వారికి డ్రోన్ల సహాయంతో ఆహార పదార్థాలు అందజేసినట్టు ప్రభుత్వం వెల్లడించింది. కామారెడ్డి, మెదక్, ఖమ్మం వంటి తీవ్ర వరద ప్రభావిత జిల్లాల్లో ఈ రెస్క్యూ ఆపరేషన్లు జరిగాయని ప్రభుత్వం పేర్కొంది.

శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టును సీఎం రేవంత్ రెడ్డి గురువారం పరిశీలించారు.రాష్ట్ర వ్యాప్తంగా కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో ఏరియల్ మార్గం ద్వారా పెద్దపల్లి జిల్లా లోని గోలి వాడ పంప్ హౌస్ వద్ద ఉన్న హెలిపాడ్ వద్దకు హెలికాప్టర్ ద్వారా చేరుకున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష పుష్ప గుచ్చం అందజేసి స్వాగతం పలికారు.అనంతరం అంతర్గాం లోని శ్రీపాద ఎల్లంపల్లి రిజర్వాయర్ ప్రాజెక్టు ను సీఎం రేవంత్ రెడ్డి రాష్ట్ర భారీ నీటిపారుదల పౌరసరఫరాల శాఖ మంత్రివర్యులు ఉత్తం కుమార్ రెడ్డి, టి పి సి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్, జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష,రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్ లతో కలిసి పరిశీలించారు. ప్రాజెక్టుకు వస్తున్న వరద, ప్రస్తుతం ఉన్న నీటి నిలువ, దిగువకు వదులుతున్న వరద మొదలగు వివరాలను ముఖ్యమంత్రి తెలుసుకున్నారు.ఎల్లంపల్లి ప్రాజెక్టు నిర్వహణ పకడ్బందిగా ఉండాలని,

వరద ముగిసే సమయానికి ప్రాజెక్టు నీటి నిల్వ పూర్తి స్థాయిలో ఉండేలా చర్యలు చేపట్టాలని సీఎం సంబంధిత ఇంజనీరింగ్ అధికారులకు సూచించారు.వరద పెరిగే నేపథ్యంలో లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని సీఎం ఆదేశాలు జారీ చేశారు.గోదావరి నీటిని తెలంగాణ రాష్ట్ర ప్రజలు సద్వినియోగం చేసుకునేందుకు వీలుగా జంక్షన్ లాగా ఎల్లంపల్లి ప్రాజెక్టును ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వం నిర్మించిందని సీఎం తెలిపారు. నిపుణులు, ఇంజనీర్ల సూచనలు, సలహాలు తీసుకొని కాళేశ్వరం ప్రాజెక్టు లోని మేడిగడ్డ , అన్నారం, సుందిల్ల ప్రాజెక్టు పునరుద్దరణ, మరమ్మత్తు అవకాశాలు పరిశీలించి చర్యలు తీసుకుంటామని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు.సీఎం రేవంత్ రెడ్డి వెంట ఇరిగేషన్ సి.ఈ. సుధాకర్ రెడ్డి, ఎస్.ఈ. శ్రీనివాస్ గుప్తా, అదనపు కలెక్టర్ రెవెన్యూ వేణు, ఆర్డీవో గంగయ్య, జిల్లాలోని ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# టారిఫ్ వార్ తాత్కాలికమే

వస్తాయని అమెరికా డిపార్ట్ మెంట్ ఆఫ్ హోమ్ ల్యాండ్ సెక్యూరిటీ పేర్కొంది. అధిక సుంకాన్ని చెల్లించాల్సిన ఉత్పత్తులలో వస్త్రాలు, దుస్తులు, రత్నాలు, ఆభరణాలు, రొయ్యలు, తో లు ఉత్పత్తులు, పాదరక్షలు, జంతు ఉత్పత్తులు, రసాయనాలు, విద్యుత్, యంత్రాలు ఉన్నాయి.ఫార్మా, ఇంధన ఉత్పత్తులు, ఎలక్ట్రానిక్ వస్తువులకు ఈ అదనపు సుంకం వర్తించదు. భారతదేశంతో పాటు బ్రెజిల్ పై అమెరికా 50 శాతం దిగుమతి సుంకాన్ని విధించింది. భారతదేశం నుంచి అమెరికాకు ఎగుమతులపై దాదాపు 48.2 బిలియన్ డాలర్ల అదనపు సుంకాలు చెల్లించాల్సివస్తుందని వాణిజ్య మంత్రిత్వశాఖ పేర్కొంది. రష్యా- ఉక్రెయిన్ యుద్ధం ముగించేలా వత్తిడి తెచ్చేందుకే అమెరికా ప్రెసిడెంట్ ట్రంప్ భారతదేశంపై ఆంక్షలు విధించారని వైట్ హౌస్ ప్రెస్ సెక్రటరీ కరోలిన్ లీవిట్ ఈ నెలారంభంలో పేర్కొన్నారు. కాగా, రష్యా చమురును తిరిగి అమ్మడం ద్వారా భారతదేశం ఆర్థికంగా లాభపడిందని అమెరికా ఆర్థిక మంత్రి స్కాట్ బెసెంట్ ఆరోపించారు. అమెరికా చర్యను ఆగస్టు 6నే భారతదేశం గర్హించింది. అది అన్యాయం, అసమంజసం అని పేర్కొంది. కొత్త లెవీ తర్వాత తక్కువ సుంకాల కారణంగా భారతదేశ పోటీదారులు మయన్మార్, థాయిలాండ్, కంబోడియా, బంగ్లాదేశ్, ఇండోనేషియా, చైనా, శ్రీలంక మలేషియా, ఫిలిఫైన్స్,వియత్నాం అమెరికా మార్కెట్ లో మెరుగైన స్థానంలో ఉంటారు. 2021-22 తర్వాత అమెరికా భారతదేశానికి అతి పెద్ద వాణిజ్య భాగస్వామిగా నిలిచింది. 2024-15లో ద్వైపాక్షక వాణిజ్యం 131.8 బిలియన్ డాలర్లకు చేరింది. అమెరికా డేటా ప్రకారం భారతదేశ ఎగుమతులు 91.2 బిలియన్ అమెరికా దాలర్లు. 50శాతం సుంకం వల్ల తీవ్రంగా ప్రభావం పడేది వస్త్రాలు, రత్నాలు, ఆభరణాలు, రొయ్యల ఎగుమతుల పైనే. అమెరికా భారీ సుంకాల కారణంగా భారతీయ పరిశ్రమలకు ఇబ్బందులు తప్పకపోవచ్చు. అమెరికా %-% భారత ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందం పై స్పష్టత వచ్చేవరకూ కంపెనీలు సిబ్బందిని తగ్గించుకుని, ఉత్పత్తిని నిలిపివేయవలసి ఉంటుందని తోలు, పాదరక్షల పరిశ్రమ అధికారి ఒకరు తెలిపారు.

వాషింగ్టన్ :భారతదేశం రష్యా నుంచి చమురు వాణిజ్యాన్ని నిలిపివేయని పక్షంలో భారత దిగుమతులపై అమెరికా విధించిన సుంకాల విషయంలో ట్రంప్ వైఖరిలో మార్పు ఉండబోదని ప్రెసిడెంట్ ఉన్నత స్థాయి ఆర్థిక సలహాదారు హెచ్చరించారు. యుఎస్ నేషనల్ ఎకనమిక్ కౌన్సిల్ డైరెక్టర్ కెవిన్ హాసెట్ ఈ హెచ్చరిక చేశారు.భారత- అమెరికా మధ్య వాణిజ్య చర్చలు సంక్లిష్టదశలో ఉన్నాయన్నారు. భారతదేశం తన మార్కెట్‌లో అమెరికా ఉత్పత్తులను అవకాశం ఇచ్చే విషయంలో మొండి వైఖరి ప్రదర్శిస్తోందని ఆయన ఆరోపించారు. భారతదేశం వైఖరిలో మార్పు ఉండని పక్షంలో ట్రంప్ వెనక్కి తగ్గుతారని తాను భావించడం లేదని కెవిన్ హాసెట్ పేర్కొన్నారు.

## లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి: మంత్రి అడ్లూరి

జగిత్యాల ప్రతినిధి: జగిత్యాల జిల్లాలో నిన్నటి నుండి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల వల్ల లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర ఎస్సీ ఎస్టీ మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పేర్కొన్నారు. అధికారులు ఎక్కడ ఎలాంటి సమస్య రాకుండా ఎప్పటికప్పుడు సత్వరమే స్పందించాలని ఆదేశించారు. ఎలాంటి ఆస్తి ప్రాణనష్టం జరగకుండా ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాలని సూచించారు. ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా గోదావరికి వస్తున్న భారీ వరద దృష్ట్యా గురువారం ధర్మపురి గోదావరి నది, ధర్మపురి మండలం నేరెళ్లలో, జగిత్యాల మండలం అనంతారం బ్రిడ్జి, రాయికల్ మండలం రామోజీపేట బ్రిడ్జి, ఇటిక్యాలలో లోలెవెల్ బ్రిడ్జిని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్, జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయా ప్రాంతాల్లో ప్రజలను అప్రమత్తంగా ఉంచాలని అధికారులకు సూచించారు. ముందు జాగ్రత్తగా చేపట్టాల్సిన చర్యల పై మంత్రి అధికారులకు కీలక సూచనలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ శ్రీరాంసాగర్ ప్రాజెక్టు నుండి 39 గేట్ల ద్వారా నీటిని గోదావరి నదిలోకి వదిలారనీ పేర్కొన్నారు.కడెం ప్రాజెక్టు నుండి 6 గేట్ల ద్వారా గోదావరి నదిలోకి నీటిని వదిలారనీ, గోదావరి నదిలోకి భారీగా నీటి ప్రవాహం వస్తున్నందున గోదావరి నది తీర ప్రాంతాలలో లోతట్టు తీర ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలనీ సూచనలు చేశారు. ఆయా ప్రాంతాల్లో ప్రజలు ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తూ అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు. ఎగువ ప్రాంతాల్లో గత కొద్ది రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలతో ఎస్ ఆర్ ఎస్ పి, కడెం ప్రాజెక్టు గేట్లు ఎత్తడంతో గోదావరిలోకి నీటి ప్రవాహం ఎక్కువ ఉన్నందున గోదావరిలో భారీగా వరద వస్తున్న దృష్ట్యా జిల్లా అధికార యంత్రాంగంతో తో కలిసి గోదావరి నది పరివాహక ప్రాంతాన్ని పరిశీలించామని తెలిపారు.. గత 15 రోజులుగా ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి వరద పై రాష్ట్రంలో ఉన్న అన్ని జిల్లాల అధికారులతో సమీక్ష నిర్వహించారని పేర్కొన్నారు.లోతట్టు ప్రాంతాల్లో ఉన్న ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని అధికారులకు సూచించడం జరిగిందని, ప్రజలు ఆందోళన పడాల్సిన అవసరం లేదని, ఎప్పటికప్పుడు జిల్లా అధికారులు, పోలీసులు అందుబాటులో ఉంటారని, అధికారులకు కూడా తీర ప్రాంత ప్రజలు సహకరించాలని మంత్రి లక్ష్మణ్ కుమార్ సూచించారు. ప్రజలంతా ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని కాంగ్రెస్ ప్రభుత్వం నిరంతరం ప్రజలకు అండగా ఉంటుందని పేర్కొన్నారు. ఎక్కడ ఏ అవసరం వచ్చినా అధికారులను తమను సంప్రదించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల ఆర్డీవో మధుసూదన్, నీటిపారుదల శాఖ అధికారులు మున్సిపల్ కమిషనర్ ఎంపీడీవో తహసీల్దారులు, పోలీస్ సిబ్బంది సిఐఎస్ఐ, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## సెప్టెంబర్ ఒకటి నుంచి రేషన్ షాప్‌ల బంద్

%రాష్ట్ర వ్యాప్తంగా రేషన్ డీలర్లకు రావలసిన కమిషన్ డబ్బులు వెంటనే విడుదల చేయాలని తెలంగాణ రేషన్ డీలర్ల సంఘా ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. ఉచిత బియ్యం పథకాన్ని విజయవంతం చేసినట్లు గొప్పలు చెప్పకుంటున్న రాష్ట్ర ప్రభుత్వం డీలర్ల కమిషన్ డబ్బులు ఇవ్వడంతో తీవ్ర జాప్యం చేస్తోందని రేషన్ డీలర్ల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నాయికోటి రాజు ఆరోపించారు. ప్రభుత్వ వైఖరికి నిరసనగా సెప్టెంబర్ ఒకటో తేదీ నుంచి రాష్ట్రంలోని అన్ని రేషన్ షాప్‌ల బంద్ నిర్వహిస్తున్నట్లు, సెప్టెంబర్ 4వ తేదీన అసెంబ్లీ ముట్టడిస్తామని ఆయన గురువారం సివిల్ సప్లై భవన్ వద్ద ఆయన విలేకరుల సమావేశంలో ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఐదు నెలల నుంచి డి రేషన్ డీలర్లకు కమిషన్ డబ్బులు, రెండు సంవత్సరాలుగా పెండింగ్ లో ఉన్న గన్ని బ్యాగ్స్ డబ్బులు రావడంలేదన్నారు. దీంతో రేషన్ డీలర్లు చాలా ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఆగస్టు 31వ తేదీ వరకు రేషన్ డీలర్లకు కమిషన్ డబ్బులు విడుదల చేయకుంటే సెప్టెంబర్ ఒకటో తేదీ నుంచి రేషన్ షాపులు మూసివేసి తహసిల్దార్ కార్యాలయం ముందు ధర్నాలు చేస్తామన్నారు. రెండో తేదీన ఆర్డీవో కార్యాలయం ముందు ధర్నా, మూడో తేదీన కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా కార్యక్రమాలు నిర్వహిస్తామని చెప్పారు. చివరకు సెప్టెంబర్ నాల్గొవ తేదీన రాష్ట్రంలోని రేషన్ డీలర్లతో అసెంబ్లీ ముట్టడి కార్యక్రమం నిర్వహిస్తామని ఆయన తెలిపారు, రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని ఆయన కోరారు.

## ఉత్తర తెలంగాణను ముంచెత్తిన భారీ వర్షాలు

పేర్కొంది. ఈ జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ చేసింది. ఆయా జిల్లాల అధికార యంత్రాంగాన్ని అప్రమత్తం చేశారు.వాతావరణ కేంద్రం అంచనాలకు అనుగుణం గా తెలంగాణలో అతి భారీ వర్షాలు పడుతున్నాయి. 27 ఉదయం 8:30 గంటల నుంచి 28వ తేదీన సాయంత్రం 5 గంటల వరకు రికార్డయిన అత్యధిక వర్షపాతం వివరాలను వాతావరణ కేంద్రం తాజాగా విడుదల చేసింది. కామారెడ్డి జిల్లాలో అత్యధిక వర్షపాతం నమోదైంది. రాజంపేట మండలం అర్గొండలో 43 సెంటిమీటర్ల వర్షం కురిసింది. నిర్మల్ జిల్లా నిర్మల్ రూరల్ మండలంలోని అక్కాపూర్‌లో 32 సెం.మీ, మెదక్ జిల్లా హవేలీఘనపూర్‌లోని సర్దానాలో 30 సెంమీ, కామారెడ్డి టౌన్ ఐడీఓసీ వద్ద 28 సెం.మీ, నిర్మల్ జిల్లా లక్ష్మణచాంద మండలంలోని వడ్యాల్‌లో 27 సెం.మీ, కామారెడ్డి జిల్లా భిక్కనూర్‌లో 27 సెం.మీ మేర వర్షపాతం నమోదైంది. మెదక్ జిల్లా హవేలీఘనపూర్‌లోని నాగపూర్‌లో 27 సెం.మీ, కామారెడ్డి జిల్లా తాడ్వాయిలో 27 సెం.మీ, కామారెడ్డి పాత రాజంపేటలో 24 సెం.మీ, నిర్మల్ జిల్లా విశ్వనాథపేటలో 24 సెం.మీ, నిర్మల్ జిల్లా నిర్మల్ రూరల్ మండలంలోని ముజిగిలో 23 సెం.మీ, మెదక్ జిల్లా చేగుంటలో 22 సెం.మీ మేర వర్షం కురిసింది.

కామారెడ్డి జిల్లా లింగం పేటలో 22 సెం.మీ, మెదక్ జిల్లా రామాయంపేటలో 20 సెం.మీ, మెదక్ ఆర్‌డీఓ కార్యాలయం వద్ద 20 సెం.మీ, కామారెడ్డి జిల్లా దోమకొండలో 20 సెం.మీ, మెదక్ జిల్లా రాజ్‌పల్లిలో 19 సెం.మీ కామారెడ్డి జిల్లా మాచారెడ్డిలోని లాచాపెట్‌లో 19 సెం.మీ, కామారెడ్డి జిల్లా సదాశివనగర్‌లో 18 సెం.మీ కురిసింది. సిద్దిపేట జిల్లా కొండపాకలో 18 సెం.మీ, కామారెడ్డి జిల్లా పల్వంచలోని ఏలుపుగొండలో 18 సెం.మీ, సిద్దిపేట జిల్లా గజ్వేల్‌లోని కొడకండ్లలో 17 సెం.మీ, కుమరం భీమ్ జిల్లా రెబ్బెనలో 17 సెం.మీ, కామారెడ్డి జిల్లా రామారెడ్డిలో 17 సెం.మీ, నిర్మల్ జిల్లా సారం గాపూర్‌లోని జామిలో 17 సెం.మీ వర్షం పడింది. కామారెడ్డి జిల్లా నాగిరెడ్డిపేటలో 17 సెం.మీ, సిద్దిపేట జిల్లా కొమురవెల్లిలో 17 సెం.మీ, కామారెడ్డి జిల్లా నిజాంసాగర్‌లోని హసన్‌పల్లిలో 17 సెం.మీ, నిర్మల్ జిల్లా సోన్ మండలంలోని పక్‌పట్లలో 17 సెం.మీ, నిర్మల్ జిల్లా లక్ష్మణచాందలో 170.0 మిల్లీ మీటర్ల మేర వర్షపాతం నమోదైనట్లు వాతావరణ కేంద్రం అధికారులు వెల్లడించారు.

## వరద ప్రభావిత ప్రాంతాలను పరిశీలించిన మంత్రి సీతక్క

ప్రాంతాల్లోని ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించి అన్ని సదుపాయాలు కల్పించి పునరావాస కేంద్రాల్లో ఆహారం, మంచినీరు, వైద్య సేవలు నిరంతరం అందుబాటులో ఉంచాలని, అధికారులు క్షేత్రస్థాయిలో ఉండి ప్రజలకు భరోసా కల్పించాలని,పజల ప్రాణాలు, ఆస్తుల రక్షణ ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యతనిస్తుందని అధికారులు వరద ప్రభావిత ప్రాంతాల్లో ఉండి ప్రతి కుటుంబానికి అవసరమైన సాయం అందించాలన్నారు. సహాయక చర్యలు నిరంతరంగా కొనసాగుతాయన్నారు. ప్రభుత్వము, అధికారుల అప్రమత్తత వల్ల ప్రాణనష్టాన్ని నివారించగలిగామని, వరద ముంపులో చిక్కుకున్న చాలామందిని రక్షించామనిసీఎం గారు వర్షాలు వరదల మీద వరుస సమీక్షలు నిర్వహిస్తూ మంత్రులను, అధికార యంత్రాంగాన్ని గైడ్ చేస్తున్నారన్నారు. అర్ధరాత్రి అకస్మాత్తుగా క్లౌడ్ బరస్ట్ జరగటం వల్ల వరద ఉధృతి పెరిగిందని, వర్షాల వల్ల జరిగిన నష్టాన్ని అంచనావేస్తున్నామని బాధితులు ఆందోళన చెందకుండా ధైర్యంగా ఉండాలని ప్రభుత్వం తప్పకుండా ఆదుకుంటుందన్నారు. ప్రభుత్వం వరద బాధితులకు స్థానిక అధికారుల ద్వారా ఆహారాన్ని సరఫరా చేస్తున్నామని ప్రకృతి విపత్తుల సమయంలో రాజకీయాలు చేయకుండా ఎవరికి తోచినట్టుగా వారు బాధితులకు అండగా ఉండాలని, లోతట్టు ప్రాంతాల ప్రజలు దయచేసి పునరావాస కేంద్రాల్లోకి వెళ్లాలని కోరారు. ఎలాంటి విపత్కాల పరిస్థితులు తలెత్తిన ఎదుర్కొనేందుకు ప్రభుత్వ యంత్రాంగమంతా సిద్ధంగా ఉందన్నారు.

## సిఎస్ పదవీకాలం 7 నెలలు పొడిగింపు

హైదరాబాద్ : తెలంగాణ సిఎస్ రామకృష్ణారావు సర్వీసు పొడిగిస్తూ కేంద్రం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నెల 31న రామకృష్ణా రావు పదవీ విరమణ చేయాల్సి ఉండగా ఆయన సర్వీసు పొడిగించాలని డివోపిటిని రాష్ట్ర ప్రభుత్వం కోరింది. దీంతో మరో 7 నెలలు సర్వీసు పొడి గిస్తూ కేంద్రం ఉత్తర్వులు ఇచ్చింది. మార్చి వరకు రామకృష్ణారావు తెలంగాణ సిఎస్‌గా కొనసాగనున్నారు.

## ఉపరాష్ట్రపతి ఎన్నికలకు బిఆర్ఎస్ దూరం?

హైదరాబాద్: ఉప రా ష్ట్రపతి ఎన్నికలకు దూరంగా ఉం డాల ని బిఆర్ఎస్ పార్టీ నిర్ణయించినట్లు సమాచారం. వచ్చే నెల 9న జరుగను న్న ఉపరాష్ట్రపతి ఎన్నకిలో ఎన్‌డిఎ అ భ్య ర్థికి గానీ, విపక్షాల అభ్యర్థికి గానీ ఓ టు వేయకుండా తటస్థంగా ఉండాలని పా ర్టీ అధిష్టానం నిర్ణయించినట్లు తెలి సింది. ఈ విషయంపై అధికారిక ప్రక టన వెలువడాల్సి ఉంది. తెలంగాణ రా ష్ట్రా నికి సెప్టెంబర్ 9లోపు ఎవరు 2 లక్షల టన్నుల ఎరువులు తీసుకువస్తా రో ఆ పార్టీ ఉపరాష్ట్రపతి అభ్యర్థికి బిఆర్ఎస్ మద్దతు ఇస్తుందని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ తేల్చి చెప్పారు. అ యితే ఇప్పటివరకు కెటిఆర్ డిమాండ్ పై కాంగ్రెస్ పార్టీ కానీ, బిజెపి పార్టీ స్పందించలేదు. ఉపరాష్ట్రపతిగా ఉన్న జగదీప్ దన్‌ఖడ్ రాజీనామాతో ఇ ప్పు డు ఉపరాష్ట్రపతి పదవికి ఎన్నికలు జర గబోతున్నాయి. ఓటింగ్ విషయం లో బిఆర్ఎస్ వ్యూహం ఏంటి అనే విష యం ప్రస్తుతం చర్చనీయాంశంగా మా రింది. ఈ ఎన్నికలో పార్లమెంట్ ఉభ య సభల సభ్యులే ఓటర్లు. ప్రస్తుతం బిఆర్ఎస్ పార్టీకి వద్దిరాజు రవిచంద్ర, దీవకొండ దామోదర్ రావు, పార్థ సార థి రెడ్డి, కె.ఆర్ సురేష్ రెడ్డి ఎంపీలు గా కొనసాగుతున్నారు.వీళ్లు ఎవరికి ఓటే స్తారనేది ఆసక్తికరంగా మారింది. 20 22లో జరిగిన రాష్ట్రపతి ఎన్నికలలో ఎన్‌డిఎ కూటమి తరపున ద్రౌపది ము ర్ము, ఇండియా కూటమి తరపున మాజీ కేంద్ర మంత్రి యశ్వంత్ సిన్హా పోటీ చే యగా, అప్పుడు తెలంగాణ సిఎంగా ఉన్న కెసిఆర్ ఇండియా కూటమి అభ్యర్థి యశ్వంత్ సి న్హాకు మద్దతు ప్రకటించారు ప్రస్తుతం ఉప రాష్ట్రపతి ఎన్నిక జరుగుతున్న నేపథ్యంలో బిఆర్ఎస్ ఎలాంటి వైఖరిని తీసుకోబో తున్నారన్నది చర్చనీయాంశంగా మారిం ది. బిజెపిలో బిఆర్ఎస్ పార్టీని విలీనం చే సేందుకు ప్రయత్నాలు జరిగాయనే ప్రచా రం ఇటీవల విస్తృతంగా జరిగింది. ఇలాం టి సమయంలో ఎన్‌డిఎ అభ్యర్థికి మద్దతు ఇస్తే బిజెపి, బిఆర్ఎస్ ఒక్కటే అనే అంటూ మరోసారి విలీన ప్రచారం తెర మీదికి వ చ్చే అవకాశం ఉంటుందని, ఒకవేళ విపక్షా ల అభ్యర్థి జస్టిస్ సుదర్శన్‌రెడ్డికి మద్దతు ఇ స్తే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని సపోర్ట్ చేశారన్న ప్రచారం జరుగుతుందని పార్టీ అధి ష్టానం భావిస్తున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుత రాజకీయ పరిస్థితులు, ప్రాధాన్యతల కార ణంగా ఎవరికి మద్దతు ఇచ్చినా సమస్య తలెత్తిందని, కాబట్టి ఉపరాష్ట్ర ఎన్నికలో తటస్థంగా ఉండడమే ఉత్తమం అని నిర్ణ యానికి వచ్చినట్లు సమాచారం.

## స్టూడెంట్ వీసా ఇక నాలుగు సంవత్సరాలే

%ట్రంప్ అధికార యంత్రాంగం వీసా గడువు కుదింపును తీవ్రతరం చేసింది. విదేశీ విద్యార్థులు, మీడియా సిబ్బంది వీసా కాల పరిమితిని మరింతగా తగ్గించేందుకు రంగం సిద్ధం అయింది. ఇకపై విదేశీ విద్యార్థులు నాలుగు సంవత్సరాలు మించి అమెరికాలో ఉండరాదు. అదే విధంగా సాంస్కృతిక ప్రతినిధు వీసాలకు కూడా గడువు తగ్గుతుంది. ఈ తరహా వీసాదార్లు అమెరికాలో ఇంతకు ముందటితో పోలిస్తే తక్కువ సమయం ఉండాల్సి వస్తుంది.ఈ రెండు రకాల వీసాల గడువు కుదింపు నిర్ణయం ఖరారు అయిందని వీసా , ఇమిగ్రేషన్ వ్యవహారాల హోం ల్యాండ్ సెక్యూరిటీ డిపార్ట్‌మెంట్ (డిహెచ్ఎస్) పత్రికా ప్రకటన వెలువరించింది. ఇకపై స్టూడెంట్ వీసాదార్లు, మీడియా వారు పరిమిత సమయం వరకూ అమెరికాలో ఉండటానికి వీలుంటుందని అధికారిక ప్రకటనతో స్పష్టం అయింది. 1978 నుంచి ఎఫ్1 వీసా హోల్డర్లు అయిన విదేశీ విద్యార్థులు అమెరికాలో అనిర్ధేశిత సమయం వరకూ ఉండే వీలుంది. దీనిని డ్యూరేషన్ ఆఫ్ స్టే అని వ్యవహరిస్తారు.ఈ హోదాతో ఉండే వారు ఇతర వీసాల మాదిరిగా కాకుండా , ఎంతకాలం అయినా ఎటువంటి తనిఖీలు ఇతరత్రా పరిశీలనలు లేకుండా అమెరికాలో ఉండవచ్చునని అధికారిక ప్రకటనలో తెలిపారు. ఇతరత్రా వీసాలు పొందిన విద్యార్థులు, మీడియా సిబ్బంది , అమెరికా ఔదార్యతను అడ్డుపెట్టుకుని ఇష్టం వచ్చినంత కాలం తిష్టవేసుకుని ఉంటున్నట్లు తాము గుర్తించామని, దీనికి అడ్డుకట్ట వేసేందుకు ఇప్పుడు నిబంధనలలో మార్పులు తలపెట్టినట్లు వివరించారు. దీని వల్ల తలెత్తే భద్రతాపరమైన అంశాలను దృష్టిలో పెట్టుకుని ఇప్పుడు ఇతర రకాల వీసాదార్లపై చెక్‌పెట్టినట్లు అధికారులు తెలిపారు. వీరి వైఖరి వల్ల అమెరికాలో పన్నుల చెల్లింపుదార్ల డాలర్లకు, అమెరికా పౌరులకు నష్టం వాటిల్లుతోందని , దీనిని గుర్తించి, సరైన విధంగా నియంత్రచేందుకు నిబంధనలను మార్చినట్లు తెలిపారు. ఇక విదేశీ మీడియా వారు ఇకపై 240 రోజుల వరకూ అమెరికాలో ఉండటానికి వీలేర్పడుతుంది. ఆంక్షల నేపథ్యంలో చైనా మీడియా ప్రతినిధులకు గడువులను మరింతా కుదించనున్నారు.

దిన పత్రిక
తొలి సమయం
వాస్తవమే గమ్యం! గమనం!!

శుక్రవారం 29 ఆగష్టు 2025

### రాఘవపురం

### డొంకదారిలో ఇసుక తోడేస్తూ గుంతలు చేస్తున్నారు

### -ఇబ్బందులు పడుతున్న పాద చారులు రైతులు



తొలి సమయం భద్రాద్రి కొత్తగూడెం /సుజాత నగర్ 28: సుజాతనగర్ మండలంలోని సీతంపేట నుండి ఎదుల వాగుకు వెళ్లే రాఘవపురం డొంకదారిలోని ఇసుక మేటలను అక్రమ ఇసుక రవాణా దారులు పారలతో తొవ్వేస్తున్నారు, డొంక పూర్తిగా గుంతలమయం కావడంతో పాదచారులు, రైతులు ఇబ్బందులు పడుతున్నారు. అడిగిన వాళ్ళను బెదిరిస్తున్నారని జనం వాపోతున్నారు, కనుక సంబంధిత అధికారులు వెంటనే చర్యలు తీసుకావాలని, జనానికి ఇబ్బందులు లేకుండా డొంకను ఎప్పటి లాగా చదును చెయ్యాలని కోరుకుంటున్నారు.

### పాలకుర్తి మాజీ ఎంపీపీ నల్లా నాగి రెడ్డి తండ్రి దశదిన కర్మలో పాల్గొన్న మాజీ మంత్రి ఎర్రబెల్లి



తొలి సమయం తొర్రూరు /పాలకుర్తి పాలకుర్తి ఆగస్ట్ 28:మండలం రాఘవపురం గ్రామానికి చెందిన మాజీ ఎంపీపీ నల్లా నాగి రెడ్డి తండ్రి రామయ్య గారి దశదిన కర్మ కార్యక్రమంలో పాల్గొని వారి చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించి , కుటుంబ సభ్యులు ధైర్యం చెప్పిన మాజీ మంత్రి వర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు గారు ఈ కార్యక్రమంలో జిల్లా , మండల , గ్రామ బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు యూత్ %డ% సోషల్ మీడియా నాయకులు పాల్గొన్నారు.

### గణనాథుని దర్శించుకున్న డాక్టర్ భరత్ కుమార్ రెడ్డి



తొలి సమయం శ్రీరంగాపూర్ ఆగస్ట్ 28 శ్రీరంగాపూర్ మండలం సేరుపల్లి గ్రామంలో వినాయక చవితి సందర్భంగా పలు యువజన సంఘాల ఆహ్వానం మేరకు భరత్ రెడ్డి స్ శ్రీ సరోజినీ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ అధినేత డాక్టర్ ఈ భరత్ కుమార్ రెడ్డి గారు సేరుపల్లి గ్రామంలో ఉన్న గణనాథులని అందరినీ కూడా దర్శించుకున్నారు పలువురు గ్రామ నాయకులు గ్రామ ప్రజలు పాల్గొనడం జరిగింది. అందరికీ మరొక్కసారి సరోజినీ హాస్పిటల్ యాజమాన్యం తరపున వినాయక చవితి శుభాకాంక్షలు తెలపడం జరిగింది

### మృతిని కుటుంబానికి ఎమ్మెల్యే మెగా రెడ్డి చేయూత



తొలి సమయం పెబ్బేరు ఆగస్టు 28 పెబ్బేరు మండలం శాఖాపూర్ గ్రామానికి చెందిన పింజరి చాంద్ బాషా(60) అనారోగ్యంతో మృతి చెందారు ఈ విషయాన్ని కాంగ్రెస్ సీనియర్ నాయకుడు,కావలి గోవింద్ వనపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే తూడి మెగారెడ్డి దృష్టికి తీసుకువెళ్లగా స్పందించి 5000రూపాయలు మృతుని కుటుంబ సభ్యులకు పంపారు ఎమ్మెల్యే ఆదేశాలమేరకు ఆర్థిక సహాయాన్ని శాఖాపూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు,న్యాయవాది, కావలి గోవింద్ కార్యకర్తలు,కాంగ్రెస్ గ్రామ అధ్యక్షులు జక్కుల శ్రీనివాసులు,ఉప్పరి కృష్ణయ్య,గొల్ల రామకృష్ణ, పుట్ట ఉషన్,గువ్వల మాసన్న,కంకలి కేశవులు,జక్కుల ఆంజనేయులు,మిషన్ వెంకటయ్య,కాంగ్రెస్ కార్యకర్తల సమక్షంలో 5వేల రూపాయలను కుటుంబాల సభ్యులకు అందజేశారు.

### యూరియా సమస్య పరిష్కారం చెయ్యాలని తహసిల్దార్ కు ఏఐకేఎస్ వినతి పత్రం..



తొలి సమయం భద్రాద్రి కొత్తగూడెం/ సుజాతనగర్ ఆగస్టు 28: రైతులకు సరిపడా యూరియా సరఫరా చేయాలని రైతాంగ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సిపిఐ అనుబంధ సంస్థ ఏఐకేఎస్ సుజాతనగర్ మండల కమిటీ ఆధ్వర్యంలో తహసిల్దార్ కు వినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ సుజాతనగర్ మండల కార్యదర్శి కుమారి హనుమంతరావు సహాయ కార్యదర్శి తాళ్లూరు ధర్మారావు గోపి రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు తాళ్లూరి పాపారావు సిపిఐ పార్టీ సుజాతనగర్ మండల నాయకులు పాల్గొన్నారు

# బాధితులను పరామర్శించిన ఎమ్మెల్యే మెగా రెడ్డి





తొలి సమయం వనపర్తి ఆగస్టు 28పలు ఆరోగ్య సమస్యలతో హైదరాబాదులోని అపోలో హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న పలువురిని గురువారం వనపర్తి శాసనసభ్యులు గౌరవ శ్రీ తూడి మేఘారెడ్డి గారు పరామర్శించారుతన వ్యక్తిగత వాహన చోదకుడు సంపత్ రెడ్డి గారి తల్లిగారు గత కొంతకాలంగా మెదడుకు సంబంధించిన సమస్యతో ఇబ్బందులు ఎదుర్కొంటుందిఇందుకు సంబంధించి హైదరాబాద్ అపోలో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఆమెను గురువారం వనపర్తి శాసనసభ్యులు గౌరవ శ్రీ తూడి మేఘారెడ్డి గారు పరామర్శించారు

బాధితులతో మాట్లాడిన ఎమ్మెల్యే వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారువెల్టూరు కృష్ణారెడ్డి గారినీపెద్దమందడి మండలం వెల్టూర్ గ్రామానికి చెందిన కృష్ణారెడ్డి తన కాలికి శస్త్ర చికిత్స చేయించుకుని అదే ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విషయాన్ని తెలుసుకున్న ఎమ్మెల్యే గురువారం బాధితుల్ని పరామర్శించి ఆరోగ్య విషయాలను అడిగి తెలుసుకున్నారు

వారికి మెరుగైన వైద్య సేవలు అందించాలని ఆసుపత్రి వర్గాలకు ఎమ్మెల్యే సూచించారుకార్యక్రమంలో వెల్టూర్ మాజీ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి , మణిగిల్ల తిరుపతిరెడ్డి తదితరులు పాల్గొన్నారు

# వికలాంగుల హక్కుల పోరాట సమితి ఆవిర్భావ దినోత్సవం

తొలి సమయం:ఇనుగుర్తి, ఆగష్టు,28:ఈరోజు ఇనుగుర్తి మండల కేంద్రంలో వీ హెచ్ పి ఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి చెడుపాక లక్ష్మయ్య ఆధ్వర్యంలో వికలాంగుల హక్కుల పోరాట సమితి 18వ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ యొక్క కార్యక్రమంలో వి హెచ్ పి ఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పోలేపాక శంకర్ కేసముద్రం మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు మరియు ఇనుగుర్తి మండల ఇంచార్జ్. కొమ్ము నాగరాజు మాదిగ వి హెచ్ పి ఎస్ మండల నాయకురాలు దికో%శీ%డ శ్రీలత పాల్గొని మాట్లాడుతూ . 18 సంవత్సరాలుగా అలుపెరగని పోరాటం చేసి వికలాంగులకు 200 పెన్షన్ 500 మరియు 1500 మరియు 3000 మరియు నాలుగు వేల 16 లు సాధించిన ఘనత వి హెచ్ పి ఎస్ కు ఉందని వారు తెలిపారు ఈ. కార్యక్రమంలో వి హెచ్ పి ఎస్ మండల నాయకులు ధీకో%శీ%డ శ్రీలత బూర సాగర్ మాజీ సర్పంచ్ దార్ల రామ్మూర్తి మాజీ ఎంపిటిసి పింగిలి శ్రీనివాస్ ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు గుజ్జునూరి బాబురావు టిఆర్ఎస్



గ్రామ అధ్యక్షుడు బేతమల్ల చంద్రయ్య సత్తూరి యాదగిరి పప్పుల వెంకన్న కందునూరి రాములు బూర ఎల్లమ్మ బూర సాయిలు గంట రాములు ఈగల కమలమ్మ వెలిశాల సుగుణమ్మ కందుల కౌలమ్మ గంజి ఐలమ్మ మునుపటి మంజుల తదితరులు పాల్గొన్నారు

# కాంగ్రెస్ పార్టీకి భారీ షాక్

### 20 మంది బీఆర్ఎస్ పార్టీలోకి చేరారు

### మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు సమక్షంలో చేరిక

తొలి సమయం పెద్ద వంగరఆగస్టు 28 పెద్ద వంగర మండలం కాన్వాయిగూడెం గ్రామ కాంగ్రెస్ పార్టీ మాజీ ఉప సర్పంచ్ కాసాని వెంకన్న, మాజీ వార్డ్ మెంబర్ కాసాని వీరయ్య అనిత, యాదవ సంఘం అధ్యక్షుడు కాసాని బుచ్చయ్య, సీనియర్ నాయకులు కాసాని శ్రీనివాస్, కాసాని పెద్ద బుచ్చయ్య, పనికర రాజాలు సుమారుగా 20 మందితో బీఆర్ఎస్ పార్టీలోకి చేరారు మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు వారికి బీఆర్ఎస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారుఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు పాలకుర్తి నియోజకవర్గ %దీ=ూ% పార్టీ నాయకులు పాకనాటి సునీల్ రెడ్డి, మండల సీనియర్ నాయకులు శ్రీరాం సుధీర్, మండల యూత్



అధ్యక్షుడు కాసాని హరీష్, మండల ఉపాధ్యక్షుడు జలగం సత్యనారాయణ, మండలం డీలర్ల సంఘం అధ్యక్షులు ముత్యం ఆంజనేయులు, మాజీ పార్టీ కార్యదర్శి చెన్న ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా పాలనలో రైతులకు ఉరితాడు యూరియా

### పాలకుర్తి - తొర్రూరు లో యూరియా కోసం

### రైతులు పడిగాపులు- ధర్నా

### రైతుల వెంట మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు

తొలి సమయం తొర్రూరు ఆగస్టు 28ఎర్రబెల్లి కామెంట్స్: రైతుల గోస విని వెంటనే స్పందించిన మాజీ మంత్రివర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు పాలకుర్తి మండలం తొర్రురు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘ కేంద్రంలో కి వెళ్లి రైతుల దీన స్థితి కి చలించి పై



అధికారులకు ఫోన్ చేసి రైతుల బాధలు తెలియజేసి తక్షణమే యూరియా ఇవ్వాల్సిందిగా డిమాండ్ చేశారు.

రైతులు పొద్దున్నుండి తిండి తిప్పలు లేక ఎరువుల కోసం ఎదురు చూస్తున్న వారికి 1 బస్తా చ్చి మాకు మభ్య పెడుతున్నారు అని తెలిపారు.ప్రజాపాలన అని ప్రజలని ఈ ప్రభుత్వం ప్రజలని వేదిస్తున్నారనికెసిఆర్ హయాంలో రాజులుగా బ్రతికిన రైతులు ఈ దూర్మార్గపాలనలో రైతులు ఎరువులకోసం అధికారుల కాళ్లు పట్టుకుంటే స్థితికి వచ్చారు.ఒకప్పుడు తెలంగాణ లో రైతు రాజ్యంగా ఒక వెలుగు వెలగగా నేడు రాక్షస రాజ్యం నడుస్తుంది.ఎరువుల సరఫరా లో అటు కేంద్రప్రభుత్వం, ఇటు రాష్ట్ర ప్రభుత్వం ఫెయిల్ అయింది.నాడు కెసిఆర్ హయాంలో 6 నెలల ముందే ఎరువులు నిలువ చేసి రైతులకు ఎరువుల కొరత లేకుండా చూసే వారు కానీ ఈ ప్రభుత్వానికి ముందు చూపులేక రైతులను ఆగం చేస్తున్నారు అని ఈ సందర్భంగా అన్నారు.

## మార్కెట్ డిమాండ్ ఉన్న పంటల సాగు

### -ప్రత్యామ్నాయ పంటల సాగు ఒక ఎకరానికి లక్షకు పైగా ఆదాయం

### -నెలనెలా స్థిరమైన ఆదాయం

### -% కూరగాయల సాగుతోనే సాధ్యం

తొలి సమయం మహబూబాబాద్/ డోర్నకల్ఆగస్ట్28:రైతులు మేలైన యాజమాన్య పద్ధతులు పాటించాలని వరి నుండి పంట మార్పిడి చేసి ఆయిల్ పామ్, ఉద్యాన పంటలు, మునగ %డ% మల్బరీ సాగు చేయాలని జిల్లా ఉద్యానవన మరియు పట్టుపరిశ్రమ శాఖ అధికారి జినుగు మరియన్న అన్నారు. గురువారం జిల్లా ఉద్యానవన మరియు పట్టుపరిశ్రమ శాఖ అధికారి డోర్నకల్ మండలంలోని ముల్కలపల్లి తదితర గ్రామాలలో సాగులో ఉన్న ఆయిల్ పామ్, అంతర పంటలు,



పూల తోటలను సంబంధిత అధికారులతో పరిశీలించారు. ఈ సందర్భంగా అధికారి రైతులకు సాగుపై పలు సాంకేతిక సలహాలు అందజేస్తూ రైతులు నికర ఆదాయం ఇచ్చే కూరగాయల పంటలను సాగు చేయాలని విజ్ఞప్తి చేశారు. పామాయిల్ తోటలలో మొదటి నాలుగు సంవత్సరాలలో అంతరపంటల కింద కూరగాయలు సాగు చేసే ప్రతీ రైతుకు ఎకరానికి రూ. 2,100/- అందించబడునని తెలిపారు. ప్రతి రైతు పొలం గట్ల మీద, పొలం చుట్టూ, పెరట్లో, ఆయిల్ పామ్, పండ్ల తోటలలో అంతర పంటలుగా, డాబాల మీద, ఇంటి ముంగిట రోజువారి అవసరాల నిమిత్తం అన్ని రకాల కూరగాయలను సాగు చేసుకోవాలన్నారు. కూరగాయల సాగులో మేలైన యాజమాన్య పద్ధతులు, నూతన రకాల సాగు, ప్రోట్రేస్లలో నారు పెంపకం, ఎత్తు మడులు, మల్చింగ్, బిందు సేద్యం, ఫర్టిగేషన్, వేప పిండి, ఆముదం పిండి వాడకం, వేప నూనె పిచికారి చేయటం, పసుపు రంగు అట్టల వాడకం, సిఫారసు చేసిన ఎరువులు వాడటం, పందిరిపై కూరగాయల సాగు, ట్రెల్లిస్ మెథడ్ లో టమాటా సాగు మొదలైన పద్ధతులు పాటించాలన్నారు.

బోర్ల క్రింద ఆయిల్ పామ్, పండ్ల తోటలు, కూరగాయలు, పూలు, మల్బరీ, పలు రకాల ఉద్యాన పంటలు సాగు చేయాలన్నారు.

ఈ కార్యక్రమంలో ఉద్యాన అధికారి ఆర్. శాంతిప్రియ, రైతులు నాగేశ్వర రావు, కొండల్ రావు, మైసయ్య తదితరులు పాల్గొన్నారు

## యూరియా కోసం మరోసారి ప్రధాన రహదారిపై బైఠాయించి ఇల్లందు మండల రైతుల నిరసన.

తొలి సమయం, ఇల్లందుఆగస్టు, 28.వర్షాల జోరుతో వ్యవసాయ సీజన్ కొనసాగుతుండగాఓయూరియా సరఫరా లేదంటూ యూరియా కోసం పడి కాపులు పడిన అన్నదాతలు... భద్రాద్రి జిల్లా ఇల్లందు పట్టణంలో మరోసారి ప్రధాన రహదారి పై నిరసన వ్యక్తం చేశారు.

ఇల్లందు ప్రాథమిక సహకార సంస్థ ఆధ్వర్యంలో ... ఇల్లందు పట్టణం లోని మార్కెట్ యాడ్ తో పాటు కొమరారం చల్లాసముద్రం లలో సబ్ సెంటర్ల ఏర్పాటుతో యూరియా సరఫరా చేస్తున్నారు. మూడుచోట్ల యూరియా నిల్వలో లేకపోగా బుధవారం రెండు లారీలలో వచ్చిన 20 మెట్రిక్ టన్నుల యూరియా సరఫరా కోసం రాగా అంతకు రెట్టింపు సంఖ్యలో రైతులు మార్కెట్ యార్డ్ కి చేరుకున్నారు... ఉదయం నుంచి పడికాపులు కాస్తున్న యూరియా ఇవ్వడం లేదంటూ ఇల్లందు పట్టణంలోని ప్రధాన రహదారికి



చేరుకొని రైతులు నిరసన వ్యక్తం చేశారు... అక్కడికి చేరుకున్న ఎమ్మెల్యే కోరం కనకయ్య రైతులను సముదాయించి యూరియా సరఫరా మార్కెట్ యార్డుకు తీసుకువెళ్లారు. వ్యవసాయ శాఖ అధికారులకు యూరియా సరఫరా చేయాలని ఆదేశిస్తూ రైతులను సముదాయించే ప్రయత్నం చేశారు. ఈ సందర్భంలో ప్రతి ఒక్కరూ ఆధార్ కార్డు చూపించి పది ఎకరాలు అని చెబుతున్నారని కొందరు యూరియా అమ్ముకుంటున్నారని ఎమ్మెల్యే చేసిన వ్యాఖ్యలకు కొందరు రైతులు అభ్యంతరం వ్యక్తం చేశారు రైతులెవ్వరు యూరియా అమ్మరని పట్టా చూసే యూరియా సరఫరా చేసేలా చూడాలని ఎమ్మెల్యేతో వ్యాఖ్యానించారు. మూడు కట్టలు మాత్రమే యూరియా ఇస్తే ఏం సరిపోతుందని అసహనం వ్యక్తం చేశారు. రైతుల నిరసనలతో అక్కడే పరిశీలన చేస్తూ యూరియా పంపిణీ ఎమ్మెల్యే పరిశీలించారు

దిన పత్రిక
తొలి సమయం



## విద్యుత్ అమరవీరుల స్ఫూర్తితో ప్రైవేటీకరణ వ్యతిరేకంగా పోరాడాలి: సి పి ఐ నేతలు



తొలి సమయం, వనపర్తి.ఆగస్టు, 28.విద్యుత్ పోరాటంలో హైదరాబాద్ బషీర్బాగ్లో కార్పోన్లో మరణించిన అమరవీరుల స్ఫూర్తితో విద్యుత్ ప్రవేగీకరణ వ్యతిరేకంగా పోరాడాలని సిపిఐ నేతలు పిలుపునిచ్చారు. వనపర్తి నియోజకవర్గ కార్యదర్శి రమేశ్, కార్యవర్గ సభ్యులు కళావతమ్మ శ్రీరామ్ గోపాలకృష్ణ మాట్లాడారు. ఉమ్మడి రాష్ట్రంలో సీఎం చంద్రబాబువిద్యుత్ చార్జీల పెంపు, ప్రైవేటీకరణకు నిర్ణయించారన్నారు. దానికి వ్యతిరేకంగా వామపక్షాలు ఆరు నెలలపాటు వెదురుపాల్లో వివిధ రూపాల్లో పోరాట కార్యక్రమాలను చేపట్టాయి అన్నారు. ఆగస్టు 28, 2000 సంవత్సరంలో ప్రభుత్వ తీర్పు నిరసనగా అసెంబ్లీ ముట్టడికి పిలుపునిచ్చి హైదరాబాద్ చేరుకున్నయన్నారు. ప్రదర్శన బషీర్బాకు చేరుకోగానే పోలీసులు జలపి రంగులు, రాళ్లు తుపాకుల కాల్పులతో దాడి చేశారన్నారు. విష్ణువర్ధన్ రెడ్డి, బాలస్వామి, రామకృష్ణ కాల్పుల్లో చనిపోగా ముఖ్యమైన నాయకులు వందలాదిమంది గాయపడ్డారన్నారు. పోరాటం ఫలితంగా విద్యుత్ చార్జీల పెంపు ప్రైవేటీకరణ ఆగిపోయిందన్నారు. అంతేగాక తర్వాత వచ్చిన అసెంబ్లీ ఎన్నికల్లో చంద్రబాబును ప్రజలు చిత్తుగా ఓడించారన్నారు.ఉద్యమాల భయంతో పాలక ప్రభుత్వాలు 10 ఏళ్ల పాటు చార్జీలు పెంచే ధైర్యం చేయలేదన్నారు. కేంద్రం విద్యుత్ రంగాన్ని ప్రైవేటీకరించేందుకు వేగంగా అడుగులు వేస్తుందన్నారు. నిలువరించేందుకు నాటి పోరాట యోధుల స్ఫూర్తితో ఉ ద్యమాలకు సిద్ధం కావాలని కోరారు. ఎన్ఎఫ్ఐ డబ్ల్యు జిల్లా గౌరవ అధ్యక్షురాలు కళావతమ్మ, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు శ్రీరామ్, సిపిఐ పట్టణ సహకార దర్శి గోపాలకృష్ణ, భవనిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు చిన్న కుర్మయ్య, ఎన్ఎఫ్ఐ డబ్ల్యు పట్టణ అధ్యక్షులు జయమ్మ, కో కన్వీనర్ శిరీష, లక్ష్మీనారాయణ, రమణ, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.
లిఏజెన్సీ ప్రాంతాలను ఎడారిగా మార్చి గోదావరి నీళ్లు తరలిపోతున్న నోరు మెదపని ఆదివాసీ ఎమ్మెల్యేలు లి

## ఇల్లందు ప్రాంత సాగు భూములకు గోదావరి నీళ్లు అందించాలి

### సెప్టెంబర్ 6న జరిగే ఆదివాసీ శిక్షణ తరగతుల ను జయప్రదం చేయండి

### -టీ ఏ జీ ఎస్.



తొలి సమయం, ఇల్లందుఆగస్టు, 28. గోదావరి పరివాహక ప్రాంతం రాష్ట్రము లో ఆదివాసీ గిరిజన జనాభా గిరిజన రైతంగం కలిగిన భద్రాద్రి జిల్లాలో ఆదివాసీ గిరిజనుల భూములను ఏజెన్సీ ప్రాంతాన్ని ఎడారిగా మార్చి ఆదివాసి భూములను బీడు భూములగా మార్చి గోదావరి నీళ్లను ఆదివాసి గిరిజన ఇతర ప్రాంతాలకు తరలిపోతున్నా గాని జిల్లాలో ఉన్న ఆదివాసి ఎమ్మెల్యేలు నోరు మెదపకుండా చోద్యం చూస్తున్నారని తక్షరమే స్పందించి ఆదివాసి గిరిజన భూములకు గోదావరి నీళ్లను మళ్లించాలని ఆ రకంగా ఇల్లందు ప్రాంతానికి సాగునీటి కోసం గోదావరి నీళ్లు తరలించాలని దీనికోసం భవిష్యత్తులో దశల వారిగా ఆందోళన కార్యక్రమాలు సంఘ ఆధ్వర్యంలో ఆదివాసి గిరిజన రైతులను సమీకరించి నిర్వహిస్తామని తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం (టి ఏ జీ ఎస్ ) మాజీ రాష్ట్ర నాయకులు వజ్జ సురేష్ పిలుపునిచ్చారు.

ఇల్లందు సంఘం కార్యాలయంలో సంఘ మండల కమిటీ సమావేశం మండల అధ్యక్షులు మూతి రాజశేఖర్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో వారు పాల్గొని మాట్లాడుతూ జిల్లాలో ఎక్కువ గిరిజన సాగు భూములు వర్షాధారణ పైనే ఆధారపడి ఉన్నాయని వర్షం వస్తే తప్ప పంటలు పండే పరిస్థితి లేదని ఈ విషయం స్థానిక ప్రజాప్రతినిధులకు తెలిసి కూడా గోదావరి నీళ్లను అందించడంలో విఫలమయ్యారని అన్నారు. గతంలో స్వర్గీయ రాజశేఖర్ రెడ్డి గారి ప్రభుత్వ ఉ న్నప్పుడు టెయిల్ పాండ్ ద్వారా ఆదివాసి గిరిజన భూముల గుండా పైపులైన్లు వేసి నీటిని తరలించకపోయారని ఇప్పుడు అదే మాదిరిగా సీతారామ ప్రాజెక్టు ద్వారా నీటిని తరలిస్తున్నారని అన్నారు. అమాయక ఆదివాసి రైతులకు అన్యాయం చేస్తున్నారని ఏజెన్సీ గిరిజన రైతుల భూములకు గోదావరి నీళ్లను అందించిన తర్వాతనే ఇతర ప్రాంతాలకు తరలించారని డిమాండ్ చేశారు. ఇల్లందు ప్రాంతానికి గోదావరి నీళ్లను అందించడానికి ఆదివాసి గిరిజన రైతులను సమీకరించి ఈ ప్రాంత భూముల సాగు కై గోదావరి నీళ్లు సాధన కోసం ఆందోళన పోరాటాలు సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తామని దీనిలో రాజకీయాలకతీతంగా అందరూ పాల్గొనాలని కోరారు. అదేవిధంగా సెప్టెంబర్ 6న సంఘం కార్యాలయంలో ఆదివాసి శిక్షణ తరగతులను ఒకరోజు నిర్వహిస్తున్నామని ఆదివాసీలను రాజకీయంగా, సామాజికంగా, సాంస్కృతికంగా చైతన్యవంతం చేయడం కోసం ఈ శిక్షణా తరగతులు నిర్వహిస్తున్నామని దీనిలో సంఘం కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

ఈ సమావేశంలో సంఘం మండల అధ్యక్ష కార్యదర్శులు మూతి రాజశేఖర్, కొడెం బోస్, తాటి భవాని, కల్తీ మహేశ్వరీ, ముడిగే రాములు, తాటి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## చుంచుపల్లి మండల ప్రెస్ క్లబ్ ఏర్పాటు



తొలిసమయం కొత్తగూడెం, ఆగస్టు 28 : సీనియర్ జర్నలిస్టుల సమక్షంలో గురువారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చుంచుపల్లి మండల ప్రెస్ క్లబ్ ఏర్పాటు చేశారు. అధ్యక్షులుగా గుణ సురేష్ (ఆంధ్రజ్యోతి), కార్యదర్శి సాంసన్ రాజు, ట్రెజరర్ అరుణ్ (నమస్తే తెలంగాణ), సహాయ కార్యదర్శి1 స్వామి (మన తెలంగాణ), సహాయ కార్యదర్శి2 కిరణ్ కుమార్ (ఆంధ్రప్రభ), గౌరవ అధ్యక్షులు గా సీనియర్ పాత్రికేయులు వాహబ్ (నవ భూమి), షఫీ (సూర్య), రాము (సాక్షి), గౌరవ సలహాదారులుగా డివి (నవతెలంగాణ), శంకర్ (వార్త), ప్రభాకర్ రెడ్డి, శివ శంకర్ (దిశ), అశోక్ (ప్రజా జ్యోతి), అఫ్జల్ పఠాన్ (తెలంగాణ వాణి), క్రమశిక్షణ కమిటీ సభ్యులుగా రాజేందర్ (వెలుగు), శివమూర్తి (మనం), హరి (ప్రజాతంత్ర), ప్రసాద్ (మెట్రో) లను ఎన్నుకోవడం జరిగింది.

# పిల్లల లెర్నింగ్ అభ్యా సన సామర్థ్యం పై ఫోకస్ పెంచాలి

### -జిల్లా వ్యాప్తంగా విద్యా శాఖ పనితీరుపై సమీక్ష సమావేశం

### జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్

తొలి సమయం మహబూబాబాద్ ఆగస్టు 28 :గురువారం జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్, కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ ( స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో, జిల్లా విద్యాశాఖ అధికారి ఏ. రవీందర్ రెడ్డి,స్పెషల్ అధికారులు కెజీవీబీ, ప్రోగ్రాం అధికారులు, మండల విద్యా శాఖ అధికారులు, ప్రధాన ఉపాధ్యాలు, స్కూల్ కాంప్లెక్స్ హెచ్ఎంలు, తదితర సంబంధిత అధికారులతో విద్యా శాఖ పనితీరుపై సమీక్ష సమావేశం నిర్వహించారు,
ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో జిల్లా విద్యాశాఖ పరిధిలోనీ అంటే జడ్పీహెచ్ఎస్, యూపీహెచ్ఎస్, కేజీవీబీలు, (898) పాఠశాలలలో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థిని, విద్యార్థులు యొక్క అభ్యసన సామర్థ్యాలను పెంచేందుకు విద్యా శాఖ తీసుకుంటున్న చర్యలు, కార్యక్రమాల వివరాలు పవర్ పాయింట్ ప్రజెంటేషన్, కాంప్లెక్స్ హెచ్ఎంలు, మండల విద్యాశాఖ



అధికారులు, ప్రధానోపాధ్యాయుల ద్వారా కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు,
ఎఫ్ఎల్ఎన్, ఎల్ఐపి, ఎఫ్ఆర్ఎస్, పిల్లల లెర్నింగ్ అభ్యసన సామర్థ్యాల పై ఫోకస్ చేయాలని, హాజరు శాతం విద్యార్థులతో పాటు ఉపాధ్యాయుని, ఉపాధ్యాయుల పెంచాలని, మధ్యాహ్న భోజనం ప్రభుత్వం సూచించిన ప్రకారం నాణ్యతగా అందించాలని, జిల్లాలోని పాఠశాలలో క్రీడా స్థలాలు ఉన్న చోట విద్యార్థులను క్రీడా లలో ప్రోత్సహించాలని సూచించారు,



అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో, మాట్లాడుతూ పీఎం శ్రీ పాఠశాలలో ప్రభుత్వం కల్పించిన నూతల డిజిటల్ తరగతుల కార్యక్రమాలను, షెడ్యూల్ ప్రకారం నిర్వహించాలన్నారు,విద్యార్థుల తల్లిదండ్రులను కూడా ప్రోత్సహించాలని సూచించారు,
ఈ కార్యక్రమంలో ప్రోగ్రామ్ అధికారులు, అప్పారావు, చంద్రశేఖర్ ఆజాద్, సంతోష్, విజయ కుమారి, శ్రీరాములు, సతీష్, లచ్చిరాం, బాలాజీ, నరసింహారావు, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ను 10వ తరగతి పరీక్షల్లో రాష్ట్రం లోనే మొదటి స్థానంలో ఉంచిన ఘనత డి ఈ ఓ ఏ రవీందర్ రెడ్డిది..

### ప్రతి ఉద్యోగి జీవితంలో పదవి విరమణ తప్పనిసరి,

### జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్

తొలి సమయం మహబూబాబాద్ ఆగస్టు 28 :గురువారం కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో మహబూబాబాద్ జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ ఏ. రవీందర్ రెడ్డి, పదవి విరమణ కార్యక్రమం జరిగింది.
ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన కలెక్టర్ మాట్లాడుతూ..ప్రతీ ఉద్యోగి జీవితంలో ఉద్యోగ విరమణ తప్పనిసరి



అని అన్నారు, సుదీర్ఘకాలం రవీందర్ రెడ్డి విద్యాశాఖలో సేవలందించి రాష్ట్రస్థాయిలో మహబూబాబాద్ జిల్లాను పదవ తరగతి పరీక్షలలో మొదటి స్థానంలో నిలబెట్టినందుకు ఆయన చేసిన కృషి అమోఘమైందన్నారు,పట్టుదల, క్రమశిక్షణ కు మారుపేరుగా ఆయన పని చేశారని గుర్తుకు చేశారు, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు లెనిన్ వత్సల్ టోప్పో, మాట్లాడుతూ విద్యాశాఖ బలోపేతానికి రవీందర్ రెడ్డి ప్రణాళికా ప్రకారం పని చేశారని క్షేత్రస్థాయిలో ప్రతి ఒక్కరూ అదే స్ఫూర్తితో ముందుకు సాగాలని ఆయన కోరారు, ఈ కార్యక్రమానికి హాజరైన తదితరులు రవీందర్ రెడ్డి చేసిన కృషి సేవలపై మాట్లాడారు,
ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు జెడ్పి సీఈవో పురుషోత్తం, బీసీ వెల్ఫేర్ అధికారి నరసింహస్వామి, ఏ డిఎస్ఎల్ఆర్ నరసింహమూర్తి, వేముల సురేష్ గ్రౌండ్ వాటర్, డీఎం సివిల్ సప్లై కృష్ణవేణి, మెప్మా పీడీ విజయ, విద్యాశాఖ సిబ్బంది అప్పారావు, చంద్రశేఖర్ ఆజాద్, శ్రీరాములు, విజయ కుమారి, సతీష్, లచ్చి రాము, బాలాజీ, నరసింహారావు, తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా గణేష్ నవరాత్రి వేడుకలు

తొలి సమయం, ఇల్లందుఆగస్టు, 28. ఆర్యవైశ్య మహాసభ, వాసవి క్లబ్ సంయుక్త ఆధ్వర్యంలో గణేష్ నవరాత్రి వేడుకలు స్థానిక 18వ వార్డులో గల శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో బుధవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. వినాయక చవితి సందర్భంగా గురువారం రెండో రోజు ఉదయం గణనాథుడికి విశిష్ట పూజలు, శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు భక్తులు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.ఈ సందర్భంగా ఆర్యవైశ్య మహాసభ మండల, పట్టణ అధ్యక్షులు ప్రొద్దుటూరి నాగేశ్వరరావు, అర్వపల్లి రాధాకృష్ణ మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా మహాసభ ఆధ్వర్యంలో గణేష్ నవరాత్రి ఉత్సవాలను వైభవంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రతి రోజు సాయంత్రం గణేష్ మండపంలో స్వామివారికి వివిధ రకాల అలంకరణలతో ప్రత్యేక



పూజా కార్యక్రమాలు చేపడతామని అన్నారు.వేడుకల్లో పాల్గొనే భక్తులందరికీ తీర్థం, ప్రసాదం ఏర్పాటు చేస్తున్నామని నిర్వాహకులు పేర్కొన్నారు. ఈ సంవత్సరం విగ్రహ దాత శ్రీరంగం సుబ్బారావు, నిత్య ప్రసాద్ దాత పెండ్యాల సుధాకర్, లడ్డు దాత సైఫా రాజశేఖర్, పూజా సామాగ్రి దాత తాటిపల్లి సుబ్బారావు గా ఉన్నారు.
ఈ పూజ కార్యక్రమంలో కమిటీ సభ్యులు యువజన సంఘం అధ్యక్షుడు నరేంద్రుల అను, కందె రమేష్, వాసవి క్లబ్ అధ్యక్షుడు భోనగిరి రవికిరణ్, యెలుగూరి మధుబాబు, గందె సురేష్, ఆనందరావు, గౌరిశెట్టి పురుషోత్తం, చందా భద్రం, వ్యామసాని రవి, పసుమర్తి వాసు, కటకం బాలకృష్ణ, యెలుగూరి మోహన్, ఆకుల సతీష్, జంగాల హరీష్, రామిడి శంకర్, గౌరిశెట్టి నగేష్, మేడా రాకేష్, అర్వపల్లి గణేష్, దివ్వెల నాగేశ్వరరావు, దోకుపర్తి అంజయ్య, శ్రీకాంత్, సైఫా సాత్విక్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ రంగనాయక స్వామి ఆలయ అభివృద్ధికి కోటి 50 లక్షల నిధులు మంజూరు

### తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపిన రాజేంద్ర ప్రసాద్ యాదవ్ వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు

తొలి సమయం శ్రీరంగాపూర్ మండలం ఆగస్టు 28
శ్రీరంగాపూర్ ఎక్స్ జెడ్పిటిసి రాజేంద్రప్రసాద్ యాదవ్ వారు మాట్లాడుతూ నూతనంగా ఏర్పడ్డ శ్రీరంగాపూర్ మండలంలో విశాల మైనటు వంటి రంగ సముద్రం బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ నందు దాదాపు 20 ఎకరాల విస్తీర్ణంతో స్వయంభు వెలిసినటువంటి ఈ యొక్క ఆలయ పరిసర ప్రాంతాల్లో గౌరవ పర్యాటక శాఖ మంత్రులు జూపల్లి కృష్ణారావు గారికి విన్నవించిన సందర్భంలో రాష్ట్ర ప్లానింగ్ బోర్డ్ వైస్ చైర్మన్ జిల్లెల్ల చిన్నారెడ్డి కృషి మేరకు గౌరవ స్థానిక ఎమ్మెల్యే తుడి మేగారెడ్డి గారు మరియు గౌరవ నాగర్ కర్నూల్ ఎంపీ సభ్యులు మల్లు రవి సహకారంతో గత బి ఆర్ ఎస్ హయంలో మీ యొక్క పర్యటక కేంద్రాన్ని కాటేజీలు నిర్మిస్తే ఈ యొక్క బీ ఆర్ ఎస్ నాయకులు ఆ పదేళ్లలో ఎక్కడ కూడా కనీసం అభివృద్ధికి సహకరించలేదు కానీ గత కాంగ్రెస్ ప్రభుత్వం యూపీఏ లో తీసుకొచ్చినటువంటి నిధుల తర్వాత మరల ఇప్పుడు గౌరవ రేవంత్ రెడ్డి గారి నాయకత్వన ఉన్నటువంటి తెలంగాణ ప్రభుత్వంలో



మాన్యశ్రీ జూపల్లి కృష్ణారావు గారు పెద్ద మనసుతో అంగీకరించి ఈ ప్రాంతానికి కోటి 50 లక్షలు రూపాయలు జీవో ఆర్టీ నెంబర్ 253 ప్రకారంగా 26 /08/ 2025 నాడు మరల మంజూరు ఇచ్చినందుకు హృదయపూర్వక కృతజ్ఞతలు గౌరవ మంత్రి గారికి పెద్దలందరికీ కూడా ఈ మండల ప్రజల తరఫున గ్రామ ప్రజల తరఫున తెలియజేస్తూ పెద్దలు మీరందరూ స్వయానా పరిశీలించి ఈ యొక్క బీమా ప్రాజెక్టులో ని రిజర్వాయర్ ఫేస్ టు నందుగల ఈ రెండు టీఎంసీ గల రిజర్వాయర్ ను మధ్యలో ఆనాటి బ్రిటిషర్స్ వచ్చి వట్టి చేసినట్టు వంటి కృష్ణ విలాస్ అనేటటువంటి మూడంతస్తుల భవనం కూడా చితిలావస్థలో ఉన్నది ఈపర్యాటకశాఖ ద్వారానే ఇరిగేషన్ పర్యాటక శాఖ ఆధ్వర్యంలో దీనిని కూడా అభివృద్ధి చేసేతందుకు సహకరించాలని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేస్తూ గత బిఆర్ఎస్ బిజెపి ప్రభుత్వాలు మాటలు చెప్పడమే తప్ప పనులు చేసింది లేదు రంగనాయక స్వామి ద్వారా మరొకసారి ఆశీస్సులు పొంది మీరందరూ ఉన్నత స్థాయిలో ఉండాలని ఈ ప్రాంతాభివృద్ధికి సహకరించాలని గౌరవ మాన్య ముఖ్యమంత్రి కూడా ఇప్పటికే ఈ యొక్క శ్రీరంగాపూర్ మండల కేంద్రాన్ని సందర్శించాలని విజ్ఞప్తి చేయడం జరిగింది. పెద్దల దృష్టికి తీసుకెళ్లడం జరిగింది ఎందుకంటే గత ముఖ్యమంత్రి కెసిఆర్ గారు వారి కుటుంబం వచ్చి ఇక్కడ ఉండేటువంటి ఆలయ పరిస్థితులను పూర్తిగా ఎంతో ఆహ్లాదకరంగా ఉందని తెలిపిన ఆనాటి ఇక్కటి స్థానిక నాయకులు మేము తీసుకొస్తాం ముఖ్యమంత్రి గారిని అని తెలిపిన ఫలితం లేకపోయినా ఈరోజు ఎలాంటి సందర్శనలు లేకుండా కాంగ్రెస్ పార్టీ మంత్రులు ప్రభుత్వంలోని పెద్దలు శ్రీరంగాపూర్ రంగనాయక స్వామి ఆలయ అభివృద్ధికి సహకరిస్తున్నందుకు పేరుపేరునా శ్రీరంగాపూర్ ప్రజల తరపున ధన్యవాదాలు తెలియజేస్తున్నాను అని వారు మాట్లాడారు ఇట్టి కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కుమ్మరి గోవిందు, మండల వర్కింగ్ కమిటీ అధ్యక్షులు రామచందర్, రమేష్, మద్దిలేటి, రైతు కాంగ్రెస్ అధ్యక్షులు రాములు, చింతలి శ్రీనివాస్, పిల్లికండ్ల కురుమన్న, తదితరులు పాల్గొన్నారు.

## ఆ మూడు పార్టీలపై ప్రజలకు నమ్మకం పోయింది: కేఏ పాల్

### మెదక్‌లో వరద బాధితులను పరామర్శించిన కేఏ పాల్

### పునరావాస కేంద్రంలో ఉన్నవారికి ఆహార ప్యాకెట్లు పంపిణీ

### పార్టీలు గెలుస్తున్నాయే తప్ప ప్రజలు గెలవడం లేదన్న పాల్

రాష్ట్రంలోని ప్రధాన రాజకీయ పార్టీలపై ప్రజాశాంతి పార్టీ అధ్యక్షుడు కేఏ పాల్ తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. ఎన్నికల ముందు హామీలిచ్చి, అధికారంలోకి వచ్చాక ప్రజలను గాలికొదిలేయడం కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలకు అలవాటుగా మారిందని ఆయన ఆరోపించారు. మెదక్ పట్టణంలో భారీ వర్షాల కారణంగా పునరావాస కేంద్రంలో తలదాచుకుంటున్న బాధితులను ఆయన పరామర్శించారు. ఈ సందర్భంగా వారికి ఆహార ప్యాకెట్లు అందజేశారు.అనంతరం మీడియాతో మాట్లాడుతూ, రాష్ట్రంలోని పార్టీల తీరు వల్ల ప్రజలకు వాటిపై పూర్తిగా నమ్మకం పోయిందని అన్నారు. "కాంగ్రెస్ 12 సార్లు, బీజేపీ 4 సార్లు, కేసీఆర్ రెండు సార్లు గెలిచారు. కానీ ఇన్నేళ్లుగా ప్రజలు మాత్రం గెలవలేకపోయారు" అని ఆయన వ్యాఖ్యానించారు. భారీ వర్షాలతో ప్రజలు తినడానికి తిండి, ఉండటానికి నీడ లేక తీవ్ర ఇబ్బందులు పడుతుంటే రాష్ట్ర ప్రభుత్వానికి కనీస బాధ్యత లేదా? అని ప్రశ్నించారు.అభివృద్ధిని పక్కనపెట్టి, మూడు పార్టీలు ఒకరిపై ఒకరు బురద చల్లుకోవడమే పనిగా పెట్టుకున్నాయని పాల్ విమర్శించారు. రాష్ట్రంలో కుల, మత, అవినీతి రాజకీయాలు చేసే పార్టీలను ప్రజలు భూస్థాపితం చేసినప్పుడే మంచి రోజులు వస్తాయని ఆయన అభిప్రాయపడ్డారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి, వర్షాల వల్ల నష్టపోయిన ప్రతి కుటుంబానికి లక్ష రూపాయల నష్టపరిహారం అందించాలని డిమాండ్ చేశారు. అలాగే, ఇళ్లు కోల్పోయిన వారందరికీ కొత్త ఇళ్లు నిర్మించి ఇవ్వాలని ఆయన కోరారు.

# ఈ పర్యాటక ప్రాంతాలను చూడటం మరవద్దు

: ప్రకృతి అందాలను ఆస్వాదించాలని ప్రతి ఒక్కరూ కోరుకుంటారు. సహజసిద్ధంగా ఏర్పడ్డ అందాలను తిలకించాలని అందరికీ ఉంటుంది. రోజూ జరిగే జీవన పోరాటంలో విశ్రాంతి కోరుకున్నా.. కాస్త సేద తీరాలని అనుకున్నా అందరికీ పర్యాటక ప్రదేశాలు చిరునామాగా నిలుస్తాయి. అలాంటివి తెలంగాణ రాష్ట్రంలో చాలా ఉన్నాయి. జీవితంలో ఒక్కసారైనా వెళ్లాలి అనిపించే చూడదగ్గ ప్రాంతాలు ప్రతి జిల్లాలోనూ ఉన్నాయి. మరి అలాంటి ప్రాంతాలను ఉమ్మడి జిల్లాల వారీగా మీరూ తెలుసుకోండి.: పర్యాటకం.. ఈ రంగాన్నిఇష్టపడని వారు ఎవరూ ఉండరు. పిన్నల నుంచి వృద్ధుల వరకు కొత్త ప్రాంతాలు, ప్రదేశాలకు తిరగడం అంటే ఎవరికి ఇష్టం ఉండదు చెప్పండి? కొందరేమో అదే పనిగా తిరిగితే.. మరికొందరు ప్రత్యేక సందర్భాల్లో వాటిని దర్శిస్తూ ఉంటారు. ఒత్తిడి సమయాల్లో ఉపశమనం కోసం చాలా మంది విహార యాత్రలకు వెళుతుంటారు. ఏదేమైనా.. రొటీన్ లైఫ్ నుంచి వెరైటీ కోరుకునే వారికి ఇవి మంచి స్ట్రెస్ బస్టర్స్(%హ్‌తీవంం దీబర్‌వతీం%). అలాంటి పర్యాటక ప్రాంతాలు తెలంగాణ రాష్ట్రంలో ఎక్కడెక్కడ ఉన్నాయో (ఉమ్మడి జిల్లాల వారీగా) ఇప్పుడు చూద్దాం.

ఆదిలాబాద్ జిల్లా: తెలంగాణకు తల వంటిది ఈ జిల్లా. ప్రకృతి అందాలకు నెలవు. కుంటాల, పొచ్చెర, మిట్టె జలపాతాలు మిమ్మల్ని పరవశంలో ముంచెత్తుతాయి. ఉట్నూర్ కోట, నాగోబా ఆలయం, కవ్వాల్ అభయారణ్యం, చదువుల తల్లి బాసర సరస్వతీ ఆలయం (%ఢ్ఝుఖీతు ంవఎజూశ్రీవ%), గాంధారి ఖిల్లా, శివ్వారం మొసళ్ల సంరక్షణ కేంద్రం, ఎల్లంపల్లి ప్రాజెక్టు, సింగరేణి బొగ్గు గనులు.. చూడదగ్గ ప్రదేశాలు.

బాసర సరస్వతీ ఆలయం

కరీంనగర్: కోటలకు పెట్టింది పేరు కరీంనగర్ జిల్లా. అగ్గిపెట్టెలో పట్టేంత ఆరు గజాల చీరను నేసిన ఘనత కరీంనగర్ నేతన్న సొంతం. సిరిసిల్ల చేనేత కళా వైభవం, ఎలగందుల, జగిత్యాల, నగునూర్, మొలంగూర్, రామగిరి కోటలు కరీంనగర్ రాజసానికి ప్రతీకలు. వేములవాడ రాజన్న, కొండగట్టు అంజన్న, కాళేశ్వర ఆలయాలు ఆధ్యాత్మిక శోభకు నిలువుటద్దాలు. దిగువ మానేరు, రాజీవ్ గాంధీ జింకల పార్కులు ఆహ్లాదకర ప్రాంతాలు.

వేములవాడ రాజన్న దేవాలయం

నిజామాబాద్: జిల్లా ప్రజల దాహార్తిని తీర్చే శ్రీరామ్ సాగర్, అశోక్ సాగర్ ప్రాజెక్టులు, బోధన్ భీముని గుట్టలు, నిజామాబాద్, సిర్నపల్లి, దోమకొండ గడీలు, డిచ్‌పల్లి రామాలయం, ఆర్మూర్ సిద్ధుల గుట్ట, రఘునాథ ఆలయం, బడా పహాడ్ దర్గా.

ఆర్మూర్ నవనాథ సిద్ధులగుట్ట

మెదక్: మెదక్ కోట, సీఎస్ఐ మెదక్ క్యాథడ్రల్ చర్చ్, ఏడుపాయల దుర్గమ్మ ఆలయం, పోచారం రిజర్వాయర్ సరస్సు, పోచారం వన్య ప్రాణుల అభయారణ్యం, సింగూరు, మానేరు జలాయాలు.

# అడవుల్లో షికారు




వన్యప్రాణుల్ని దగ్గర్నుంచి చూడాలంటే జూకి వెళ్లాలి. కానీ ఎన్‌క్లోజర్‌లలోకంటే అడవిలో స్వేచ్ఛగా విహరించే జంతువుల్ని చూస్తే ఆ మజానే వేరు. ఇలాంటి అనుభవాన్ని సొంతం చేసుకోవాలంటే ఈ ఫారెస్ట్ డెస్టినేషన్ ప్లాన్ చేయాలి.

పెరియార్ వైల్డ్‌లైఫ్ శాంక్చురీ

777 కి.మీ విస్తీర్ణం ఉన్న ఈ శాంక్చురీ కేరళలో ఉంది. దీన్లో అడవి దున్నలు, సాంబార్ డీర్, అడవి పందులు, వెయ్యి దాకా ఏనుగులు, 35 నుంచి 40 పులులు ఉన్నాయి. మౌంటెన్ సీనరీ, జంగిల్ వాక్‌కు అనుకూలమైన ఈ శాంక్చురీ జంతు ప్రేమికులకు కన్నుల పండగే! దీని నడిబొడ్డున ఉన్న క ృత్రిమ సరస్సు శాంక్చురీ మొత్తానికి ప్రధాన ఆకర్షణ. 1895లో బ్రిటిషర్లు వన్యప్రాణుల దాహార్తి తీర్చటం కోసమే ఈ కొలనును ఏర్పాటు చేశారు. ఉదయం ఈ కొలను దగ్గరకు చేరుకుంటే దాదాపు అన్ని రకాల వన్యప్రాణులను చూడొచ్చు. ఇందుకోసం ఇక్కడ బోట్ క్రూజ్‌లు అందుబాటులో ఉంటాయి. బోట్ మీద అప్పర్ డెక్ మీదకు చేరుకుంటే ఈ జంతువుల్ని స్పష్టంగా చూసే వీలుంటుంది. ప్రయాణ సమయానికి గంట ముందే పడవ దగ్గరికి చేరుకుంటే నచ్చిన సీట్లో కూర్చోవచ్చు. ఉదయం 7 గంటల క్రూజ్ అన్ని రకాల అనుకూలమైనది. ఇలా కుదరకపోతే సొంతంగా బోట్ అద్దెకు తీసుకునే వెసులుబాటు కూడా ఉంది. అడవిలో నీళ్లు లేనప్పుడు మాత్రమే జంతువులు ఈ సరస్సు దగ్గరకు వస్తాయి. కాబట్టి వర్షాకాలంలో కాకుండా వేసవిలోనే ఈ ట్రిప్ ప్లాన్ చేసుకోండి.

ఇలా చేరుకోవచ్చు: పెరియార్‌కు దగ్గరున్న ఎయిర్‌పోర్ట్‌లు తమిళనాడులోని కొచ్చి లేదా మధురై. రైల్లోనైతే కొట్టాయం వరకూ వెళ్లొచ్చు. రోడ్డు ద్వారానైతే మధురై, కుమిలి, ఎర్నాకుళంల నుంచి నేరుగా బస్సులుంటాయి. విశాఖపట్నం నుంచి కొచ్చికి విమానాలున్నాయి. రానుపోను ఛార్జీ 11 వేలు. అక్కడికి చేరుకుని టాక్సీలో శాంక్చురీ ఉన్న టెక్కడి చేరుకోవచ్చు. హైదరాబాద్ నుంచైతే కొచ్చికి నేరుగా విమానంలో చేరుకుని అక్కడినుంచి 154 కి.మీ దూరంలో ఉన్న టెక్కడికి క్యాబ్‌లో వెళ్లిపోవచ్చు. వైజాగ్, హైదరాబాద్‌ల నుంచి ట్రైన్ అయితే కొట్టాయం వరకు చేరుకుని అక్కడినుంచి క్యాబ్ ద్వారా టెక్కడికి వెళ్లాలి. ఛార్జీలు 600 నుంచి 800 రూ.

ముదుమలై సఫారీ

తమిళనాడులోని మైసూరు, ఊటీల మధ్యలో ఉన్న ముదుమలై నేషనల్ పార్క్ వన్యప్రాణులకు నిలయం. విస్తారమైన ఈ చిక్కని అడవిలో ఏనుగులు, అడవిదున్నలు మొదలు పులులు కూడా ఉంటాయి. ఈ నేషనల్ పార్క్‌లో సఫారీలే ప్రత్యేక ఆకర్షణ. అడవిగుండా తెప్పకాండు జంక్షన్ దాటి పది కి.మీ ప్రయాణిస్తే సఫారీ ఆఫీస్ చేరుకోవచ్చు. ఇక్కడ జీప్, వ్యాన్, ఎలిఫెంట్ సఫారీల్లో నచ్చిన దాన్ని ఎంచుకోవచ్చు. ప్రతి ఉదయం, సాయంత్రం వ్యాన్ సఫారీ ఉంటుంది. సఫారీ 30 నిమిషాలపాటు సాగుతుంది. ఇక జీప్ సఫారీ అడవి లోపలికి వెళ్లకపోయినా ప్రధాన ప్రదేశాలను చుట్టి వస్తుంది. ప్రైవేటు జీప్ ఆపరేటర్లు నడిపే వీటిని తెప్పకాడు సఫారీ ఆఫీసు దగ్గరే ఎక్కాలి. ఏనుగు సఫారీని ఇక్కడి ఫారెస్ట్ డిపార్ట్‌మెంట్ నడుపుతుంది. టిక్కెట్లు ఊటీలోని ఫారెస్ట్ ఆఫీసలోనే కొనాలి. సఫారీ ఆఫీస్ ఎదురుగా ఉన్న ఎలిఫెంట్ ఇంటరాక్టివ్ క్యాంప్‌లో ఏనుగులకు ఆహారం పెట్టడం, వాటి చేత చిన్న చిన్న పనులు చేయించటంలాంటివి చూడొచ్చు. ముదుమలై ట్రైబల్స్ తయారుచేసిన ఉత్పత్తులు ముదుమలై టైగర్ రిజర్వ్ సావనీర్ షాప్‌లో కొనుక్కోవచ్చు.

ఇలా చేరుకోవచ్చు: హైదరాబాద్ నుంచి కోయంబత్తూరుకు విమానంలో వెళ్లి అక్కడినుంచి క్యాబ్ ద్వారా ముదుమలై చేరుకోవచ్చు. ప్రయాణ ఖర్చు 4 వేలు. ట్రైన్‌లో కూడా ఇదే దారి. ఖర్చు 2500. విశాఖపట్నం నుంచి వెళ్లాల్సివస్తే ట్రైన్‌లో నేరుగా కోయంబత్తూరు వెళ్లి అక్కడినుంచి క్యాబ్‌లో ముదుమలై చేరుకోవచ్చు. ప్రయాణ ఖర్చు 2000.

కన్హా నేషనల్ పార్క్

మధ్యప్రదేశ్‌లోని కన్హ నేషనల్ పార్క్‌లో పులులు, చిరుతపులులు, జింకలు, అడవిదున్నలు, 300 రకాల పక్షులు చూడొచ్చు. ఈ అడవిలో ప్రవేశించటానికి మూడు దార్లుంటాయి. వీటిలో ఫేమస్ గేట్ ఖతియా. ఇది ఖతియా గ్రామంలో ఉంటుంది. మిగతా రెండు ముక్కి, సరాహి. కన్హా సఫారీలో విహరించాలంటే ప్రయాణానికి 120 రోజుల ముందుగానే ఆన్‌లైన్‌లో టిక్కెట్స్ రిజర్వ్ చేసుకోవాలి. వీటిలో కేవలం 10 శాతం టిక్కెట్లను ఓపెనింగ్‌కి 10 నిమిషాలముందు సఫారీ గేటు దగ్గర విక్రయిస్తారు. అడవిలో మరింత లోపలికి వెళ్లాలనుకుంటే దానికి అదనంగా చెల్లించాలి. ఉదయం 6 నుంచి 11 గంటలవరకూ, మధ్యాహ్నం 3 నుంచి 6 వరకూ రెండు సఫారీ స్లాట్స్ ఉంటాయి. వీటిలో ఉదయం సఫారీ ఎంచుకుంటే పులుల్ని చూసే వీలుంటుంది.

ఇలా చేరుకోవాలి: హైదరాబాద్ నుంచి నాగపూర్, జబల్‌పూర్, రాయ్‌పూర్...వీటిలో ఏదో ఓ చోటికి చేరుకుని అక్కడినుంచి టాక్సీలో పార్క్‌కు చేరుకోవచ్చు. విమాన ఛార్జీ 3 వేలు. విశాఖపట్నం నుంచి కూడా ఇదే దారిన వెళ్లాలి. విమాన చార్జీ 3 వేలు. ట్రైన్‌లో వెళ్లాలంటే దగ్గరున్న గోండియా జంక్షన్‌కు చేరుకుని అక్కడినుంచి పార్క్‌కు చేరుకోవచ్చు.

సత్పుర నేషనల్ పార్క్

ఈ పార్క్ మధ్యప్రదేశ్‌లోని హొషంగాబాద్‌లో ఉంది. లోతైన లోయలు, ఎత్తైన కొండ చరియలు, వాటర్‌ఫాల్స్, సాల్ చెట్లతో నిండిన చిక్కని అడవి ఈ నేషనల్ పార్క్ ప్రత్యేకతలు. ఇక ఈ అడవిలోని జంతువులను చూడటానికి ఇక్కడ రకరకాల సఫారీలు ఉంటాయి. కేవలం పులుల కోసమే ప్రత్యేకించిన ఎలిఫెంట్ సఫారీలో ఏనుగుల మీదకి ఎక్కి పులులను ఎంతో దగ్గర్నుంచి చూసి ఫొటోలు తీసుకోవచ్చు. ఇలా కాదనుకుంటే సొంతంగా గంట రెండు గంటలపాటు ఏనుగులను అద్దెకు తీసుకుని అడవిలో విహరించొచ్చు. బోట్, కనోయి లేదా కయాక్‌ల మీద నది ఒడ్డున ప్రయాణిస్తూ పక్షుల్ని చూడొచ్చు. హొటల్‌వాళ్లు ఏర్పాటుచేసే జీప్ సఫారీలు కూడా ఎంచుకోవచ్చు.

ఇలా చేరుకోవాలి: ఈ పార్క్‌కు దగ్గరగా భోపాల్, జబల్‌పూర్, నాగపూర్‌ల్లో విమానాశ్రయాలున్నాయి. కాబట్టి అక్కడికి విమానం ద్వారా చేరుకుని టాక్సీ ద్వారా పార్క్‌కు చేరుకోవచ్చు. ఇక్కడికి దగ్గర్లోని రైల్వే స్టేషన్లు ఇటార్సి, పిపారియా, సోహగ్‌పూర్‌లో ఉన్నాయి. ఇక్కడికి చేరుకుని టాక్సిలో పార్క్‌కు వెళ్లొచ్చు. విమానంలో వెళ్లాలంటే విశాఖపట్నం నుంచి ముందుగా హైదరాబాద్ లేదా ఢిల్లీ చేరుకుని అక్కడినుంచి భోపాల్‌కు మరో విమానంలో వెళ్లాలి. మొత్తం ప్రయాణానికి 10 వేలు ఖర్చవుతుంది. భోపాల్ నుంచి పార్క్‌కు నేరుగా ట్రైన్లున్నాయి. ఛార్జీ 600. హైదరాబాద్ నుంచైతే భోపాల్‌కు విమాన ఖర్చు 4 వేలు, ట్రైన్ ఖర్చు 1400. బస్‌లో వెళ్లాలంటే నాగ్‌పూర్ అక్కడినుంచి భోపాల్ చేరుకోవచ్చు. మొత్తం ఖర్చు 1400.

# లంకలో రామాయణ యానం

రావణుడు సీతను ఎత్తుకెళ్లి దాచిన ప్రదేశం. హనుమంతుడు దహనం చేసిన నగరం. లక్ష్మణుని కోసం ఆంజనేయుడు తెచ్చిన సంజీవని పర్వతం ఉన్న ప్రదేశం. రాముడు రావణుణ్ణి సంహరించిన స్థలం. అదే.. శ్రీలంక. రామాయణానికి సంబంధించిన ఎన్నో ఆనవాళ్లను ఇప్పటికీ పదిలంగా దాచుకున్న శ్రీలంకను తప్పక సందర్శించాల్సిందే. ఆ వివరాలు ఇవి.

సీతమ్మను వెతుకుతూ లంకను చేరిన హనుమంతుడు ఆ నగర సౌందర్యాన్ని చూసి అబ్బురపడ్డాడట. ఇది లంకా పట్టణమేనా? పొరపాటున స్వర్గలోకానికి వచ్చానా? అని అనుకున్నాడట. హనుమంతుణ్ణి సైతం మైమరపింప చేసిన లంకానగర శోభ శ్రీలంకలో ఇప్పటికీ కనిపిస్తూనే ఉంటుంది.

గుర్లపోత : రావణుడికి సంబంధించిన అయిదు విమానాశ్రయాలు లంకలో చూడొచ్చు. గుర్లపోతలో విమాన మరమ్మత్తు కర్మాగారం కూడా ఉంది. వాల్మీకి రామాయణంలోనూ ఈ గుర్లపోత ప్రస్తావన ఉంది. రావణుడి విమానం పెద్ద నెమలి ఆకారంలో ఉండేదట. దీనిని సింహళ భాషలో గుర్లపోత అంటారు. అంటే పక్షివాహనం అని అర్థం. విమానాన్ని సింహళ భాషలో దండు మోనరా అంటారు. అంటే ఎగిరే నెమలి అని అర్థం.



సీతా కొటువ : సీతమ్మ కోట అని పిలుస్తారు. సీత ఇక్కడే ఉండేదని చెప్తారు.

అశోకవనం : అశోకవాటిక అని పిలిచే ఈ వనంలోనే సీతాదేవిని రావణుడు బంధించి ఉంచాడు. ఇక్కడి ప్రక ృతి శోభకు సీతమ్మ మురిసి, తనకు త్వరగా వశమవుతుందని ఆశించాడు. ఈ ప్రదేశంలో ఎవరు ప్రతిష్ఠించారో తెలియని వేల ఏళ్ల నాటి సీతారామచంద్రుల విగ్రహాలు మనకు కనిపిస్తాయి. తప్పక చూడాల్సిన ప్రదేశం ఇది.

సీత ఎలియా : సీత ఎలియా అంటే రావణుడు సీతమ్మను ఇక్కడికి రథంలో తెచ్చేందుకు వాడిన దారి అని అర్థం. సీతాదేవి కన్నీటితో ఏర్పడిన నీటికుండ అని ఇక్కడి ప్రజల విశ్వాసం పక్కనున్న వాగులో సీతమ్మ స్నానం చేసేదని చెప్తారు. ఈ నీటి కుండాన్ని ఆనుకుని హనుమంతుని అడుగులను ఇక్కడ చూడొచ్చు. వీటిలో కొన్ని అడుగులు పెద్దవి, కొన్ని చిన్నవి ఉంటాయి. హనుమంతుడు తన ఆకారాన్ని మార్చుకోగలడు అన్నదానికి ఇవి సంకేతంగా కనిపిస్తాయి.



ఉస్సంగోడ : ఇది రావణుడి విమానాశ్రయం. ఇక్కడికి సమీపంలోని మొక్కల్లో నల్లమట్టి ఉంటుంది. ఇది మామూలు నల్లరేగడి మట్టో లేక మరొకటో కాదు. బాగా కాలిపోయి ఉన్నట్లు కనిపించే మట్టి ఇది. ఈ మట్టి ఇలా ఎందుకు ఉందో ఇప్పటి వరకు ఏ శాస్త్రవేత్తలకు అంతుబట్టలేదు. హనుమంతుడి లంకాదహనం కారణంగా మట్టి ఈ విధంగా మారిందని చెబుతుంటారు.

ఇస్త్రిపుర : అంటే స్త్రీలు సంచరించే ప్రాంతం అని అర్థం. హనుమంతుడు లంకకు వచ్చి బీభత్సం చేసిన తరువాత రావణుడు ముందు జాగ్రత్త చర్యగా రావణుడు సీతాదేవిని అశోకవాటిక నుంచి ఇస్త్రిపురకు తరలించాడట. ఇక్కడి నుంచి కూడా రావణగోడా అనే ప్రాంతానికి సీతను తరలించినట్టు చెప్తారు. అది ఇస్త్రిపురకు మరోవైపున ఉంది.

గాయత్రి పీఠం (లంకాధీశ్వరార్ ఆలయం) : మేఘనాధుడు(ఇంద్రజిత్తు) తపస్సు చేసి శివుడిని మెప్పించిన స్థలం. ఇక్కడి శివలింగం నర్మదానది నుంచి వచ్చిందట. ఇది ఇక్కడి మొదటి గాయత్రి పీఠం.

పాతాళలోక : ఇది మైరావణుడి రాజ్యం. రామలక్ష్మణులను అపహరించిన మైరావణుడు వారిని ఈ ప్రదేశంలోనే దాచాడు. హనుమంతుడు వచ్చి మైరావణునితో పోరాడి రామలక్ష్మణులను తన భుజాలపై ఎక్కించుకుని తీసుకెళ్లాడు. ఈ ప్రదేశం అత్యంత అద్భుతంగా ఉంటుంది.

సంజీవని పర్వతం : ఇది రితిగలలో ఉంది. మేఘనాధుడి నాగాస్త్రానికి మూర్ఛపోయిన లక్ష్మణుడికి స్పృహ తెప్పించడానికి హనుమంతుడు సంజీవని మూలిక తెచ్చేందుకు వెళ్తాడు. అయితే సంజీవని మూలిక ఏదో తెలియక మొత్తం కొండనే పెకిలించుకుని వస్తాడు. అది అయిదు ముక్కలై రుమసల, ఇంగాల్, రితిగల, తొలుకొండ, ఇంగిరిపితియ అనే ఐదు చోట్ల పడిందట. ఈ పర్వతాన్ని రాముసోలా అని ఇక్కడి ప్రజలు పిలుస్తారు. ఈ పర్వతం ఒక విచిత్రమైన పర్వతం. ఇది ఆంజనేయుడు తీసుకువచ్చిన సుమేరు పర్వతమే అనడానికి అనేక కారణాలున్నాయి. ఇలాంటి పర్వతభాగం శ్రీలంకలో మరెక్కడా కనిపించదు. మనకు ఇది మామూలు కొండ. కానీ శ్రీలంక ప్రజలకు ఆసుపత్రిగా ఉపయోగపడుతుంది. ఈ పర్వతంలో దొరికే మొక్కలన్నీ ఔషధ మొక్కలే కావటం గమనార్హం. ఈ ఔషధ మొక్కలు పెరగాలంటే ప్రత్యేకమైన మట్టి కావలసి ఉంటుంది. ఈ కొండపై మనకు కనిపించే మట్టి హిమాలయాల్లో మాత్రమే సాధారణంగా కనిపిస్తుంది.

కెలినియా : రావణుడి తమ్ముడు విభీషణుడి రాజభవనం ఉన్న ప్రాంతం. ప్రస్తుతం బౌద్ధ ధర్మాన్ని పాటిస్తున్న శ్రీలంకలో కెలినియా చాలా ముఖ్యమైన ప్రదేశం. బుద్ధ భగవానుడు ఈ ప్రాంతానికి వచ్చినట్టు చరిత్ర చెబుతుంది. బౌద్ధులు శ్రీలంకకు వస్తే కెలినియా చూడకుండా వెళ్లరు. ఆ పక్కనే విభీషణుడి భవనాన్నీ సందర్శిస్తారు. లంక పార్లమెంటులో విభీషణుడి చిత్రపటం సైతం ఉంటుంది.

దునువిల : ఈ ప్రదేశాన్ని కూడా తప్పక చూడాలి. ఇదొక సరోవరం. దునువిల అంటే బాణాన్ని ప్రయోగించిన సరోవరం అని అర్థం. రాముడు రావణుడిపై ఇక్కడే బ్రహ్మాస్త్రం ప్రయోగించాడని చెప్తారు. దీనిపక్కనే ఒక ఎత్తైన కొండ ఉంటుంది. ఇక్కడి నుంచే రామసైన్యాన్ని మొదటిసారి చూశారట.

కటరగమ : యుద్ధం చివరి రోజున ఇంద్రుడి కోరికపై కార్తికేయుడు యుద్ధరంగానికి వచ్చాడట. అందుకు గుర్తుగా ఇక్కడ కార్తికేయుడి ఆలయం కనిపిస్తుంది.

ఎహంగల : అంటే బెడ్‌రాక్ (విశ్రామరాయి) అని అర్థం. ఇక్కడే రావణుడి దేహాన్ని ప్రజలు చివరిసారి నివాళి అర్పించేందుకు ఉంచారట. ఈ కొండ 3 మైళ్ల దూరం నుంచి, మూడు పక్కల నుంచి స్పష్టంగా కనిపిస్తుందట.

దివురుంపోల : దీనర్థం ఒట్టు వేసిన ప్రదేశం. ఇక్కడే సీతమ్మ అగ్నిపరీక్షకు గురై నిలిచిందట. శ్రీలంక న్యాయవ్యవస్థ కూడా ఇక్కడి ఆలయాన్ని గౌరవించి ఇక్కడ వివాదాలకు తీర్పు చెప్పటాన్ని సమ్మతిస్తుందట.

మునీశ్వర్గం : రాముడు పుష్పకవిమానంలో తిరిగి వెళ్తుండగా రావణుడిని చంపిన బ్రహ్మహత్యాపాతకం వెంట పడసాగింది. అయితే ఈ మునీశ్వరం అనే ప్రాంతానికి రాగానే ఆ దోషం రాముడికి కనిపించలేదట. వెంటనే శివుణ్ణి ప్రార్థించి దోష నివ ృత్తికి ఉపాయం కోరగా శివుడు మానవారి, తిరుక్కోణేశ్వరం, తిరుకేదేశ్వరం, రామేశ్వరంలో శివలింగాలు ప్రతిష్ఠించమని ఆదేశించాడట.

తిరుక్కోణేశ్వరం : ఇక్కడ అగస్త్య మహాముని శివుడి ఆజ్ఞతో ఆలయం నిర్మించాడట. రాముడు ఇక్కడి లింగాన్ని ఆరాధించినట్లు చెప్తారు. ఈ ఆలయాన్ని దర్శించాల్సిందే.

కన్నియ : తన తల్లి అంత్యక్రియల తరువాత స్నానాదులకు మంచి నీరు కరువైందట. అప్పుడు రావణుడు తన త్రిశూలంతో ఏడుసార్లు నేలను గట్టిగా కొట్టాడట. దీంతో ఏడు ప్రాంతాలలోని నీటి ధార ఉబికి వచ్చింది. సముద్రానికి దగ్గరలో మంచినీటి బావులు ఇవి. ఈ ఏడింటిలో నీటి ఉష్ణోగ్రతలు ఏడు రకాలుగా ఉంటాయి. ప్రత్యక్షంగా వాటిని చూడొచ్చు.

సొరంగ మార్గాలు : రావణుడి నిర్మాణ నైపుణ్యాన్ని చాటి చెప్తూ ఇక్కడ అనేక భూగ ృహాలు ఒకదానితో ఒకటి అనుసంధానించబడి ఉంటాయి. ఇవి మానవ నిర్మితాలని తెలుస్తుంటుంది. ఆనాటి నైపుణ్యం తెలియాలంటే ఈ సొరంగాలను తప్పక చూడాల్సిందే.

ఎలా చేరుకోవచ్చు ? : హైదరాబాద్, విశాఖపట్నం నుంచి కొలంబొకు విమానసర్వీసులున్నాయి. వీసా తీసుకోవడం తప్పనిసరి. రానుపోను విమాన చార్జీలు 15 వేల రూపాయలు అవుతాయి .

# నోవోటెల్ ఇమాజికా కొత్త సెలవు విడిది



దైనందిన జీవితం నుంచి బయటపడి కోరుకున్నట్లుగా గడిపేందుకు అనువైన ఒక చక్కని ప్రదేశమే థీమ్ పార్క్ ఇమేజికా. ఒక నే పథ్య పార్క్, ఒక వాటర్ పార్క్, స్నో పార్క్ ఒక హొటల్ ఇలా అన్నింటినీ అంతర్జాతీయ ప్రమాణాలతో ఉండేలా ఇమేజికా మీకు ఒకేచోట అందిస్తుంది. అత్యాధునికమైన హొటళ్లల్లో తలమానికం లాంటిది నోవోటెల్ ఇమేజికా. విభిన్నమైనవన్నీ ఒకే చోట కేంద్రీక ృతమై ఉన్నాయి. ఈ సెలవు విడిదిని మరింత ఉత్సాహంగా మార్చేందుకు గాను, త్వరలోనే ఆసియాలోనే అతి పెద్దదైన స్నో పార్క్ కూడా ఇమేజికాలో ప్రారంభం కానుంది. ఈ విషయమై "భారతదేశంలో అంతర్జాతీయ ప్రమాణాలతో సెలవులు గడిపే అనుభూతిని కలిగించే ప్రదేశాన్ని ఏర్పాటుచేయడం, ఒక కమ్మని కల సాకారమైనట్లు అనిపిస్తోంది. ఇతర దే శాలకు వెళ్లే పనిలేకుండా దేశంలోనే విడిది కోరుకునే వారికి అత్యుత్తమమైన కేంద్రమిది. మా అతిధులనుంచి వచ్చిన స్పందనలతో మీటింగ్‌లు, ఇన్సెంటివ్‌లు, కాన్ఫరెన్స్‌లు, ఎగ్జిబిషన్లతో పాటుపెళ్లిళ్లు, కుటుంబ సెలవు పర్యటనలకు అనుకూలంగా ఇమేజికాను రూపొందిస్తున్నాం" అన్నారు యాడ్‌ల్యాబ్స్‌కు చెందిన పూజా శెట్టిదేవరా. ఇమేజికాలో నడిచే విలాసవంతమైన నాటకంలో ఎవరైనా భాగం కావచ్చు. అలీబాబా డెన్‌లో దొంగలను కాల్చేయవచ్చు. భారతీయ డైనోసార్ అయిన రాజాసారస్ నుంచి మిమ్మల్ని మీరు కాపాడుకోవచ్చు. మేజిక్ రంగుల రాట్నంలో తిరగవచ్చు. సరస్సులో కనిపించే జీవాలతో ఆడుకోవచ్చు నీటి తుపాకులతో మీ ప్రత్యర్థులను లక్ష్యంగా చేసుకుని కాల్చవచ్చు. ఇలా మిమ్మల్ని అబ్బురపరిచే ఎన్నెన్నో ఆటలు, నేపథ్యాల సమాహారమే ఈ నోవోటెల్ ఇమేజికా. కల్పిత సముద్రాల్లో అట్టడుగు ప్రాంతాల్లోకి డ్రైవ్ చేసి, డార్క్ ప్రిన్స్ రహస్యాలను ఛేదించవచ్చు. గోల్డ్ రష్, నైట్రో, స్క్రీమ్ మెషీన్, డీప్ స్పేస్, డేర్ 2 డ్రావ్ వంటివి మిమ్మల్ని గుక్క తిప్పుకోనీకుండా ఉద్రూతలూగిస్తాయి. ఈ పార్కుల్లో వినోదం, నవ్వులు, సాహసం, విందు, షాపింగ్, ఆతి?థ్యం అన్నీ ఉన్న అద్భుత మైన విడిది ప్రాంతమిది. ఇమేజికా, ఆక్వామేజికాల్లో ప్రవేశానికి టికెట్ ధరలు వరుసగా రూ. 1599, 899. సెలవు విడిదిని, నేపథ్య పార్కులను భారత దేశంలో తిరిగి నిర్వచించే స్థాయిలో ఎదుగుతున్న ఈ పార్కు మీ కుటుంబానికి అత్యధిక వినోదాన్ని తప్పనిసరిగా అందిస్తుంది.



దిన పత్రిక తొలి సమయం

శుక్రవారం 29 ఆగష్టు 2025

# ఆ రెండు చిత్రాలు ఇలా.. మరి రష్మిక గర్ల్ ఫ్రెండ్ ఎలా?



ఆ రెండు చిత్రాలు ఇలా.. మరి రష్మిక గర్ల్ ఫ్రెండ్ ఎలా? టాలీవుడ్ సినీ ఇండస్ట్రీలో లేడీ ఓరియెంటెడ్ సినిమాలకు కూడా మంచి ఫ్యాన్ బేస్ ఉందన్న విషయం తెలిసిందే. %దీఎ: వీ్రాత్ఖుంస్త్రుఖ్త్ర ఎ 24-ాబస్త్ర 2025 10:00ూవీ ాస్త్రుతీవ%: టాలీవుడ్ సినీ ఇండస్ట్రీలో లేడీ ఓరియెంటెడ్ సినిమాలకు కూడా మంచి ఫ్యాన్ బేస్ ఉందన్న విషయం తెలిసిందే. ఇప్పటికే పలువురు హీరోయిన్లు.. తెలుగులో ఆ జోనర్ లో రూపొందిన చిత్రాల్లో నటించారు. బాక్సాఫీస్ వద్ద మంచి హిట్స్ కూడా అందుకున్నారు. అదే సమయంలో తమ చిత్రాలతో సినీ ప్రియులను ఓ రేంజ్ లో అలరించారు. కానీ రీసెంట్ గా రిలీజ్ అయిన రెండు లేడీ ఓరియెంటెడ్ మూవీ అనుకున్న స్థాయిలో మెప్పించలేకపోయాయి! స్టోరీ పరంగా ఓకే అయినా.. బాక్సాఫీస్ వద్ద మంచి వసూళ్లు రాబట్టలేదు. దీంతో కమర్షియల్ హిట్స్ గా నిలవలేదు. దీంతో ఇప్పుడు సోషల్ మీడియాలో ఆ విషయం వైరల్ గా మారింది. అనేక మంది నెటిజన్లు స్పందిస్తున్నారు. %ూశ్రీంశీ =ఝ౦% – రామ్ చరణ్ మూవీనే రిజెక్ట్ చేసిన తమ్ముడు బ్యూటీ.. బంగారం లాంటి ఛాన్స్ మిస్ చేసుకుందే! టాలీవుడ్ బడా ప్రొడక్షన్ హౌస్ మైత్రీ మూవీ మేకర్స్ రీసెంట్ గా 8 వసంతాలు మూవీని రూపొందించింది. ఫణీంద్ర నర్సెట్టి దర్శకత్వం వహించిన ఆ సినిమా జూన్ 20వ తేదీన విడుదలైంది. శేఖర్ కమ్ముల కుబేర మూవీతో పోటీ పడింది. రిలీజ్ కు ముందు నెలకొల్పిన అంచనాలను అందుకోలేకపోయింది. బాక్సాఫీస్ వద్ద తేలిపోయింది. రీసెంట్ గా పరదా మూవీ రిలీజ్ అయిన విషయం తెలిసిందే. యంగ్ బ్యూటీ అనుపమ పరమేశ్వరన్ నటించిన ఆ సినిమాను ప్రవీణ్ కండ్రేగుల తెరకెక్కించారు. సినిమా కంటెంట్ బాగుందని సినీ ప్రియులు చెబుతున్నా.. ఆడియన్స్ మాత్రం థియేటర్స్ కు వెళ్లినట్లు కనిపించడం లేదు. ఓపెనింగ్స్ బాగా తక్కువగా ఉన్నట్లు తెలుస్తోంది. %ూశ్రీంశీ =ఝ౦% – పుల్లలు పెట్టేవాళ్ల వల్లే ఇవన్నీ: అక్కినేని వెంకట్ అయితే అలా లేడీ ఓరియెంటెడ్ జోనర్ పై ఆడియన్స్ లో ఇంట్రెస్ట్ తగ్గిందని చెప్పలేం. ఈ రోజుల్లో ప్రేక్షకులంతా స్టార్ క్యాస్టింగ్ ను పట్టించుకోవడం లేదు. బడ్జెట్ ను కూడా పరిగణనలోకి తీసుకోవడం లేదు. కేవలం తమను ఆకట్టుకునే అంశాలు ఉంటే కచ్చితంగా వెళ్తున్నారు. థియేటర్స్ లో సినిమాను ఫుల్ గా ఆదరిస్తున్నారు. అందుకే మేకర్స్ ఇంకాస్త ఫోకస్ పెడితే థియేటర్స్ లో సినిమాలు మంచి విజయం సాధించే అవకాశం ఉ ంటుంది. అదే సమయంలో ఇప్పుడు రష్మిక నటిస్తున్న లేడీ ఓరియెంటెడ్ మూవీ గర్ల్ ఫ్రెండ్ పై అందరి ఫోకస్ పడింది. రాహుల్ రవీంద్రన్ దర్శకత్వం వహిస్తున్న ఆ మూవీ.. మరికొద్ది రోజుల్లో థియేటర్స్ లో రిలీజ్ కానుంది. కాబట్టి ఆ సినిమా లేడీ

# ఫేక్ న్యూస్‌పై లావణ్య సీరియస్



అందాల రాక్షసి సినిమాతో టాలీవుడ్ లోకి అడుగుపెట్టిన బ్యూటీ లావణ్య త్రిపాఠి. మొదటి సినిమాతోనే సూపర్ హిట్ కొట్టిన ఈ అమ్మడు అక్కడి నుంచి వెనక్కి తిరిగి చూసుకునే ఛాన్స్ లేకుండా వరుస అవకాశాలు సొంతం చేసుకుంటూ వచ్చింది. యంగ్ హీరోలతో జత కడుతూ సక్సెస్ లని సొంతం చేసుకుంది. నటిగా తనదైన బ్రాండ్ క్రియేట్ చేసుకోవడం లావణ్య చాలా వరకు విజయవంతం అయినట్లే అని చెప్పొచ్చు. స్టార్ హీరోయిన్ అనే బ్రాండ్ క్రియేట్ చేసుకోకపోయిన తెలుగు హిందీ భాషలలో టైర్ 2 హీరోలకి జోడీగా మారిపోయింది. ప్రస్తుతం తమిళంలో అధర్వ మురళికి జోడీగా లావణ్య త్రిపాఠి ఒక సినిమాలో చేస్తోంది. మరో వైపు తెలుగులో రెండు వెబ్ సిరీస్ లు కూడా లైన్ లో ఉన్నాయి. పులిమేక వెబ్ సిరీస్ తో ఈ బ్యూటీ డిజిటల్ ఎంట్రీ ఇచ్చారు. మొదటి వెబ్ సిరీస్ మంచి హిట్ టాక్ సొంతం చేసుకుంది. ఇదిలా ఉంటే కొద్ది రోజుల క్రితం ఈ బ్యూటీకి మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్ తో ఎంగేజ్మెంట్ అయ్యింది. వీరిద్దరూ కలిసి మిస్టర్ అంతరిక్షం సినిమాలలో నటించారు. ఆ సమయంలో ఇద్దరిమధ్య ప్రేమ చిగురించింది. అప్పటి నుంచి లవ్ లోనే ఉన్న ఈ జంట ఆ విషయం బయట ప్రపంచానికి తెలియకుండా జాగ్రత్త పడటంలో మాత్రం సక్సెస్ అయ్యారు. ఇక పెద్దలని ఒప్పించి ఇప్పుడు కొత్త జీవితం స్టార్ట్ చేసేందుకు సిద్ధం అవుతున్నారు. ప్రస్తుతం వీరు చేస్తోన్న ప్రాజెక్ట్స్ కంప్లీట్ అయ్యాక ఈ ఏడాది ఆఖరులో పెళ్లి జరిగే ఛాన్స్ ఉందని టాక్ వినిపిస్తోంది. ఇటలీలో పెళ్లి చేసుకోవాలని అనుకుంటున్నారు. గత రెండు రోజులుగా లావణ్య త్రిపాఠి తీవ్రమైన వ్యాధితో బాధపడుతోంది అంటూ సోషల్ మీడియాలో విస్తృతంగా ప్రచారం జరుగుతోంది. ఏదైనా కొత్తవాటిని చూసినపుడు భయపడే అరుదైన వ్యాధి బారినపదిందనే టాక్ వైరల్ చేస్తున్నారు. తాజాగా దీనిపై లావణ్య త్రిపాఠి రియాక్ట్ అయ్యింది. నాకు అరుదైన వ్యాది ఉందా? నాకు తెలిసి నేను చాలా ఆరోగ్యంగా ఉన్నాను. ఎలాంటి తప్పుడు సమాచారం ప్రచారం చేయడం వలన మీకొచ్చే లాభం ఏంటి అంటూ లావణ్య త్రిపాఠి ప్రశ్నించినట్లు తెలుస్తోంది. తనకి అరుదైన వ్యాధి ఉందనే ప్రచారం అంతా అబద్ధం అంటూ కొట్టిపారేసింది.



ప్రస్తుతం మోస్ట్ హ్యాపెనింగ్ హీరోయిన్స్ ఎవరు అంటే ఠక్కున వినిపించే పేర్లలో శ్రీలీల పేరు ముందు ఉంటుంది అనడంలో ఎలాంటి సందేహం లేదు. హీరోయిన్ గా శ్రీలీల పెళ్లి సందడి సినిమా తో టాలీవుడ్ లో అడుగు పెట్టింది. అంతకు ముందు ఇతర భాషల్లో కొన్ని సినిమాల్లో కనిపించినా కూడా శ్రీలీలకు అన్ని భాషల్లో గుర్తింపు తెచ్చింది మాత్రం ధమాకా అనే విషయం తెల్సిందే.

మొదటి సినిమా పెళ్లి సందడి నిరాశ పర్చిన కూడా అదృష్టం కొద్ది శ్రీలీలకు వరుసగా ఆఫర్లు వస్తున్నాయి.ప్రస్తుతం మహేష్ బాబు.. పవన్ కళ్యాణ్.. బాలయ్య.. రామ్ ఇలా వరుస పెట్టి స్టార్ హీరోల సినిమాల్లో నటిస్తూ వస్తోంది. ప్రస్తుతం శ్రీ లీల చేతిలో అర డజను సినిమాలు ఉన్న విషయం అందరికి తెల్సిందే. హీరోయిన్ గా శ్రీలీల తెలుగు లో పెళ్లి సందడి సినిమా తో ఎంట్రీ ఇచ్చింది. అయితే ఆమె తెలుగు సినీ రంగ ప్రవేశం మూడు సంవత్సరాలు ఆలస్యం అయ్యింది అంటూ తాజాగా యంగ్ హీరో నాగ శౌర్య ఒక ఇంటర్వ్యూలో చెప్పుకొచ్చాడు. నాగ శౌర్య తాజా ఇంటర్వ్యూలో మాట్లాడుతూ తన హిట్ మూవీ ఛలో కోసం మొదట శ్రీలీల ను సంప్రదించాం. ఆమె దాదాపుగా కన్ఫర్మ్ అయ్యింది. కానీ చివరి నిమిషం లో శ్రీలీల నో చెప్పడంతో చేసేది లేక ఆ స్థానం లో రష్మిక మందన్నా ను హీరోయిన్ గా చేయడం జరిగింది. రష్మిక కెరీర్ ఏ రేంజ్ లో దూసుకు పోతుందో మనకు తెల్సిందే. ఛలో మిస్ అయినా కూడా శ్రీలీల పెళ్లి సందడితో ఎంట్రీ ఇచ్చి దూసుకు పోతుంది.

# శ్రీలీల మూడేళ్లు లేట్.. ఐనా కుమ్మేస్తోంది!

TEL TEL RNI NO 12283 VEMULA AYODHYA RAMULU TOLI PODDU PUBLICATIONS AND PRINTERS GRAPHICS
H-NO 1-6-155/43/45/4 NANDI NAGAR POST : MANDAL DIST : MAHABUBABAD TELANGANA STATE INDIA PIN CODE 506 101